లారీ ఢీ.. యువకుడి మృతి



కశింకోట, న్యూస్‌టుడే: జాతీయ రహదారి నూతన గుంటపాలెం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. సీఐ అల్లు స్వామినాయుడు కథనం ప్రకారం.. ఎలమంచిలి మండలం షేకిల్లపాలెంకు చెందిన **పెంటకోట సాయి** (23) బైక్‌పై తాళ్లపాలెం నుంచి ఎలమంచిలి వైపు వెళ్తున్నాడు. పాలకేంద్రం వద్ద వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టడంతో సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై మనోజ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు





వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో శనివారం జిల్లా స్థాయి రహదారి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. బ్లాక్ స్పాట్‌లో లైటింగ్ బోర్డు, సిగ్నల్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా అవసరమైతే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా రవాణా అధికారి మనోహర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాల్లో తనిఖీలు చేసి నివేదికలు ఇస్తామన్నారు. డీఆర్‌డీఏ పీడీ శచీదేవి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.



విశ్వ విపణిలో వనితలు రాణించేలా..

■ ఓఎన్‌డీసీ యాప్‌లో జిల్లా మహిళల ఉత్పత్తులు

■ ప్రముఖ సంస్థలకు దీటుగా నిలిచేలా కార్యాచరణ

నర్సీపట్నం/ అర్బన్, న్యూస్‌టుడే

ఆధునిక సమాజంలో వచ్చిన ప్రతి మార్పును అవకాశంగా మలుచుకుని విశ్వ విపణిలో జిల్లా పొదుపు సంఘాల మహిళలు రాణించేలా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే జిల్లాలో తొలి అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఓపెన్ నెట్‌వర్క్ ఫ్రం డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) యాప్ ద్వారా జిల్లాలోని పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు విక్రయించుకునేందుకు మహిళలు ముందడుగు చేస్తున్నారు.



పొదుపు సంఘాల ప్రతినిధులకు ఓఎన్‌డీసీపై వివరిస్తున్న మెప్మా పీడీ సరోజిని

శిక్షణ ఇచ్చి.. ఉపాధి కల్పించి... పొదుపు సంఘాల్లోని మహిళల పిల్లలు వివిధ నైపుణ్యాలు పెంచుకుని ఉద్యోగాల్లో స్థిరపడేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పాలిటెక్నిక్ చదువుకుని నిరుద్యోగులుగా ఉన్నవారు ఎంతమంది ఉన్నారనేది గుర్తించేందుకు జిల్లాలో ఇటీవల సర్వే నిర్వహించగా 27,172మంది నమోదయ్యారు. వీరందరికీ కేంద్రం సహకారంతో నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మెప్మా పథ సంచాలకులు సరోజని తెలిపారు.

ఉత్పత్తులను ఆహ్వానిస్తున్నాం... తయారుచేసిన ఉత్పత్తులు ఓఎన్‌డీసీ యాప్ ద్వారా అమ్ముకోవడానికి మహిళలను ఆహ్వానిస్తున్నాం. ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేకుండా గ్లోబల్ మార్కెట్‌లో అమ్ముకునేలా



వెన్నంటి నిలుస్తాం. మహిళలకు ప్యాకింగ్ పనిలో శిక్షణ, అవసరమైన వారికి బ్యాంకు రుణాలు ఇప్పిస్తాం. ప్రస్తుతం కొంతమంది మహిళలు విదేశీ యాప్‌ల ద్వారా విక్రయాలు చేస్తున్నారు. ఆ యాప్‌ల యాజమాన్యాల నుంచి ఇరవై రోజుల వరకు నగదు జమ కావడం లేదు. కేంద్రం రూపొందించిన యాప్ ద్వారా విక్రయించుకుంటే నాలుగైదు రోజుల్లోనే నగదు జమ అవుతుంది.

– సీహెచ్.సందీప్, జీవనోపాధుల విభాగం ఇన్‌ఛార్జి, మెప్మా

నర్సీపట్నం, ఎలమంచిలి పురపాలక సంఘాల్లో 2,598 పొదుపు సంఘాల్లో 27,254 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరిలో అనేకమంది కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూనే వివిధ రకాల వస్తువులను తయారు చేసి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం పొదుపు సంఘాల మహిళలు మెప్మా బజార్లలో, మేళాల్లో లేదా సొంతంగా విక్రయించుకుంటున్నారు. ఇప్పుడు ఓఎన్‌డీసీ యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో అమ్ముకునే అవకాశం కల్పించారు. అధికారులు కార్యాచరణకు దిగగానే జిల్లాలో 48 మంది మహిళలు తాము తయారుచేసిన ఉత్పత్తుల వివరాలు ఓఎన్‌డీసీలో ఉంచేందుకు ముందుకొచ్చారు. వివిధ రకాల ఏటికొప్పాక బొమ్మలు, జూట్, వస్త్రంతో తయారు చేసిన అందమైన చేతి సంచులు, నాణ్యమైన గిల్ట్ నగలు వంటివి ప్రస్తుతం విక్రయానికి ఉంచారు. వీరు యాప్‌లో వివరాలు పెట్టగానే రూ. 56 వేల విలువైన వస్తువులు అమ్ముడుపోయాయి. ప్రముఖ ఈ-కామర్స్ సైట్లలో ఉంచితే గరిష్ఠంగా



విశాఖపట్నం నగరపాలక సంస్థలో సెల్లార్ పాయింట్‌లో ఏటికొప్పాక బొమ్మలు

35 శాతం వరకు కమిషన్‌గా చెల్లించాల్సి వస్తోంది. ఓఎన్‌డీసీ యాప్‌లో ఉంచేవాటికి మాత్రం కేవలం మూడు నుంచి పదిశాతం మాత్రమే కమిషన్‌గా తీసుకుంటారు. తద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన వస్తువులు లభ్యమవుతాయి. ప్రస్తుతానికి జీవీఎంసీ సెల్లార్ పాయింట్‌ను గోదాముగా వినియోగించుకుంటున్నారు. యాప్‌లో ఆర్డర్ రాగానే ఇక్కడ నుంచే ప్యాకింగ్ పనులు పూర్తి చేసి కొనుగోలుదారులకు పంపిస్తారు.



పాదయాత్ర చేస్తున్న కూటమి నాయకులు శివదత్ తదితరులు

శ్రీవారి లడ్డూ కల్తీ మహాపచారం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ చేయడం మహాపచారమని జనసేన నాయకుడు బోడపాటి శివదత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా శనివారం పాయకరావుపేట నుంచి 20 కి.మీ. పాదయాత్ర చేపట్టారు. పాండురంగస్వామి ఆలయంలో పూజలు చేశారు. జనసేన నాయకుడు తోట నగేష్, తెదేపా మండల శాఖ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు పాదయాత్రకు మద్దతు తెలిపారు. పేటలో ఆయనతో కలిసి పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా శివదత్ మాట్లాడుతూ వైకాపా నాయకులు అక్రమాలు చేసి అడ్డంగా దొరికిపోయారని చెప్పారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. తెదేపా నాయకులు పల్లా విలియంకేరీ, చింతలపు పద్దు, ఎమ్పీటీసీ సభ్యుడు కె.సత్తిబాబు, చింతకాయల రాంబాబు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రానికి నక్కపల్లి మండలంలోని ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకుని పూజలు చేశారు.

మార్చిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ సూచించారు. అక్కిరెడ్డిపాలెం కాలనీలో 'మన ఇల్లు-మన గౌరవం' కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడారు. లబ్ధిదారులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తాగునీరు, విద్యుత్తు సదుపాయం లేదన్నారు. నీటి సదుపాయం లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామన్నారు. వారంలోగా సమస్యలన్నీ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో చిన్నికృష్ణ, తహసీల్దార్ శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ విజయకృష్ణన్

తెదేపా నేతలకు అభినందనలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే రాష్ట్ర పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్పొరేషన్, గృహనిర్మాణ సంస్థల ఛైర్మన్లుగా నియమితులైన పీలా గోవిందసత్యనారాయణ, బత్తుల తాతయ్యబాబులను తెదేపా కార్యాలయంలో నాయకులు శనివారం సత్కరించారు. పదవులు పొందిన వీరికి అభినందనలు తెలిపారు. నాయకులు మళ్ల సురేంద్ర, శ్రీరామ్మూర్తి భాను చందర్, సాయి పాల్గొన్నారు.



పీలా, తాతయ్యబాబులను సత్కరించిన తెదేపా నాయకులు

కదులుతుంటే మీరు.. ఆగనులే నేను!


నేడు ప్రపంచ గుండె దినోత్సవం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

● అనకాపల్లికి చెందిన 35 ఏళ్ల యువకుడు ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. రోజూ ఉదయం వెళ్లి రాత్రి వస్తాడు. ఉరుకూ పరుగు జీవితం. ఇటీవల గుండెలో నొప్పి రావడంతో ఆసుపత్రికి తీసుకొచ్చి చికిత్స అందించారు. వ్యాయామం చేస్తూ మందులు వాడమని వైద్యులు సలహా ఇచ్చారు.

● కశింకోటకు చెందిన బాలుడికి ఆయాసం ఎక్కువగా వస్తుండడంతో అనకాపల్లిలో బాలల సత్వర చికిత్సా కేంద్రానికి తీసుకొచ్చారు. బాలుడి గుండెలో రంధ్రం ఉందని గుర్తించి చికిత్స అందించారు.

● మాడుగులకు చెందిన ఓ వ్యక్తికి గుండె నొప్పి రావడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఇక్కడ అందుబాటులో ఉంచిన ఇంజక్షన్‌ను ఇవ్వడంతో ప్రాణాపాయం తప్పింది.



చిన్నారుల్లోనూ..: అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 18 ఏళ్లలోపు వారికి అనకాపల్లి, నర్సీపట్నంలోని బాలల సత్వర చికిత్స కేంద్రం (డీఈఐసీ)లో చికిత్స అందిస్తున్నారు. రంధ్రాలు పడిన వారిలో వయస్సు పెరిగే కొద్ది మూసుకుపోయే అవకాశం ఉందని, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. గుండెపోటుకు గురైన వారికి ప్రాణాపాయం నుంచి తప్పించేలా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంజక్షన్లు ఇస్తున్నారు.



ప్రైవేటుగా వేల రూపాయల ధర ఉండే ఈ ఇంజక్షన్లను ఇటీవల కాలంలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం, కె.కోటపాడు, మాడుగుల, కోటవురట్ల, చోడవరం, నక్కపల్లి, ఎలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీటిని అందుబాటులో ఉంచారు. గుండె జబ్బుకు గురైన వారికి ఈసీజీ తీసి గుండె ముందు భాగం రక్తప్రసరణలో రక్తం గడ్డకడితే ఇంజక్షన్ ఇస్తారు.

జిల్లాలో గుండె వ్యాధితో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. వయస్సుతో సంబంధం లేకుండా హృద్రోగానికి గురికావడం అందరిలో ఆందోళనను కలిగిస్తోంది. యువతీ యువకులు సైతం ఈ జబ్బుల బారిన పడుతున్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో గుండె సంబంధిత వ్యాధిగ్రస్థుల



పెరుగుతున్నారని వైద్యులు చెబుతున్నారు. అనకాపల్లి జిల్లా ఆసుపత్రికి రోజుకు 500 నుంచి 600 మంది రోగులు వస్తుంటే వీరిలో 30 నుంచి 40 మంది గుండె సంబంధిత సమస్యలతో వస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

ఆసుపత్రిలో కార్డియాలజిస్ట్ లేకపోవడంతో జనరల్ ఫిజీషియన్ రోగులను తనిఖీ చేసి మందులు అందిస్తున్నారు. అత్యవసర వైద్యం అవసరమైతే కేజీహెచ్‌కు పంపుతున్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో కిమ్స్



ఐకాన్ ప్రైవేటు ఆసుపత్రి నుంచి కార్డియాలజిస్ట్ సిబ్బంది ప్రతి గురువారం గుండె జబ్బులతో బాధపడుతున్న రోగులకు ఉచితంగా వైద్యం అవసరమైన వారికి 2డీ ఈకో పరీక్ష చేస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు.

చిన్నారుల ఆరోగ్యంపై అప్రమత్తం... అప్పుడే పుట్టిన చిన్నారుల నుంచి 18 ఏళ్ల లోపు వరకు గుండెజబ్బులతో పాటు ఏ అనారోగ్య సమస్యలు వచ్చినా బాలల సత్వర చికిత్స కేంద్రంలో ఉచితంగా చికిత్స చేసి మందులు అందిస్తాం. అనకాపల్లి కేంద్రంలోకి ఈ ఏడాది జనవరి నుంచి నేటి వరకు 25 మంది చిన్నారులకు గుండె రంధ్రం పడినట్లు గుర్తించి చికిత్స అందించాం. నలుగురికి శస్త్రచికిత్సలు చేశాం.



– డాక్టర్ జి.క్రాంతి, చిన్నపిల్లల వైద్య నిపుణులు, డీఈఐసీ

జీవన శైలి, ఆహారపు అలవాట్లే కీలకం... మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లే గుండె జబ్బులకు ప్రధాన కారణం. జిల్లాలో ఎనిమిది సీహెచ్‌సీల్లో



ఇంజక్షన్లు అందుబాటులో ఉంచాం. జిల్లాలో ఇప్పటికి 92 మందికి వీటిని చేశాం. జిల్లా ఆసుపత్రిలో గురువారం మధ్యాహ్నం నుంచి ప్రైవేటు ఆసుపత్రి సహకారంతో గుండె సంబంధిత వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి చికిత్స అందిస్తున్నాం. –డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినుల సత్తా

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాయకరావుపేట బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఈ నెల 24న తిరుపతిలో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14 పోటీల్లో బి.పద్మప్రియాంక (ఎనిమిదో తరగతి), షేక్ ఆస్మా (ఎనిమిదో తరగతి), కె.దుర్గాపూర్ణిమ (ఏడో తరగతి) సత్తా చాటారు. వీరిలో బి.పద్మప్రియాంక 27 కేజీల విభాగంలో వెండిపతకం సాధించింది. విద్యార్థులను ప్రధానోపాధ్యాయిని డీఎస్ భవాని, పీడీ ఎం.మీనా తదితరులు అభినందించారు.



విద్యార్థినులతో ప్రధానోపాధ్యాయిని భవాని తదితరులు

పాములవాక విద్యార్థుల ప్రతిభ

కోటవురట్ల, న్యూస్‌టుడే: పాములవాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారు. . అండర్-17లో బాలుర కబడ్డీలో కె.దుర్గాప్రసాద్, ఖోఖోలో పి.రాజేష్, చందరంగంలో సత్య వరుణ్ కుమార్, బాలిక విభాగంలో ఖోఖోలో కె.కాశీ అన్నపూర్ణ, ఎల్.వెంకటి, బ్యాడ్మింటన్, 100 మీటర్ల పరుగు పందెంలో ఎస్.దుర్గాభవానీ, అండర్-14 ఖోఖో, 600 మీటర్ల పరుగు పందెంలో ఎల్.లిఖిత మని, కె.జాహ్నవి, 100 మీటర్ల పరుగు పందెంలో ఎస్.రేష్మ, ఖోఖోలో ఎల్.గౌతమ్, ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు అచ్యుతరావు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ అభినందించారు.



జిల్లా స్థాయికి క్రీడలకు ఎంపికైన బాలికలను అభినందిస్తున్న ఉపాధ్యాయుడు

జగన్‌ను స్వామి క్షమించరు


ఎలమంచిలిలో ఎమ్మెల్యే విజయ్‌కుమార్, కూటమి నేతల ర్యాలీ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూను అపవిత్రం చేసిన మాజీ సీఎం జగన్, టీటీడీ మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డిలను వేంకటేశ్వర స్వామి క్షమించరని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. ఎలమంచిలిలో శనివారం రాత్రి ఆయన కూటమి నాయకులతో కలిసి వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురవీధుల్లో భక్తులతో కలసి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ చేశారన్నారు. నాయకులు బొద్దపు శ్రీను, గొర్లె నానాజీ, కరణం రవికుమార్, కొఠారు సాంబ, గుర్రాల శేఖర్, పల్లా సత్యనారాయణ, విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆగమశాస్త్రాన్ని అపహాస్యం చేసిన జగన్ సర్కారు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ఆగమశాస్త్రాన్ని అపహాస్యం చేయడమే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం ఐదేళ్లు తిరుపతి ప్రవిత్రతను పాడుచేసిందని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ మండిపడ్డారు. కాసుల కోసం జంతువుల కొవ్వు కలిసిన నాసిరకమైన నెయ్యితో తిరుపతి లడ్డూను తయారుచేయించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ దీక్షకు మద్దతుగా అచ్యుతాపురం వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద రెండో రోజు ప్రాయశ్చిత దీక్ష నిర్వహించారు. లడ్డూ, అన్న ప్రసాదాన్ని పాడుచేసి, ఆలయంలో శుభ్రత లేకుండా చేసి హిందువుల మనోభవాలపై గత పాలకులు ఉద్దేశపూర్వకంగానే దాడి చేశారన్నారు. అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. వీధుల్లో రోడ్లమీద చెత్త కనిపిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని ఎమ్మెల్యే హెచ్చరించారు అచ్యుతాపురం నుంచి వెదురువాడ వరకు రెండు కిలోమీటర్ల మేర ఆయన పాదయాత్ర చేసి కాలువలు, చెత్త సేకరణను పరిశీలించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులదేనన్నారు. అచ్యుతాపురం కూడలిలో ఆటోలో ఇష్టానుసారంగా నిలుపుదల చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని సీఐ గణేష్‌ను ఆదేశించారు. నాయకులు ద్వారపురెడ్డి బాబ్జీ, కొయ్యా శ్రీనివాసరావు, ప్రేరణ రమణ, కరెడ్ల ప్రకాశ్, బైలపూడి రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, చిన్నారావు పాల్గొన్నారు.

వినిపిస్తోందా?

ప్రపంచ చెముడు నివారణ దినం నేడు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

"అనకాపల్లికి చెందిన యువకుడు చెవికి సంబంధిత సమస్యతో ఆసుపత్రికి వచ్చాడు. పరీక్షించగా చెవిలో నరాలు దెబ్బతిన్నాయి. వైద్యుడు అడిగితే డీజే సౌండ్‌లో నృత్యం చేశానని చెప్పాడు. పరీక్ష చేసి వైద్యం అందించారు. అదృష్టవశాత్తు మందులతో నయమైంది.

"ఎలమంచిలికి చెందిన ఎనిమిదేళ్ల బాలికకు సరిగా వినిపించడం లేదని అనకాపల్లిలో బాలల సత్వర చికిత్స కేంద్రానికి వచ్చింది. స్క్రీనింగ్ పరీక్ష చేసి చెవిటి మిషన్ పడుతుందని చెప్పి ఉచితంగా మిషన్ అందించారు.

శబ్ద కాలుష్యంతో వినికిడి సమస్యలు అధిక మవుతున్నాయి. అధిక శబ్దంతో చెవుడు బారిన పడుతున్న వారు పెరుగుతున్నారు. అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి వచ్చే ఈఎన్‌టీ రోగుల్లో చెవికి సంబంధిత సమస్యలతో వచ్చే వారు రోజుకు 10 నుంచి 15 మంది ఉంటున్నారు. వీరిలో వినికిడి సమస్య ఉన్న వారు ఎక్కువగానే ఉంటున్నారు. రోడ్లపై భారీగా వాహనాలు పెరగడం, అధిక శబ్దంతో హారన్లు మోగడం, డీజే సౌండ్స్, క్వారీల పేలుళ్లతో వ్యాధి గ్రస్థులు పెరుగుతున్నారు.

✦ ఇటీవల అనకాపల్లిలోని బాలల సత్వర చికిత్స కేంద్రంలో చెవికి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్ష చేశారు. జిల్లా వ్యాప్తంగా 62 మంది చిన్నారులు పరీక్షా కేంద్రానికి వచ్చారు. వీరిలో 16 మందికి వినికిడి పరికరాలు అవసరం అవుతాయని గుర్తించి ఉచితంగా అందించారు.

✦ చెవి నుంచి చీము కారడం, నరాల బలహీనతతో చెవుడు వస్తుందని వైద్యులు చెబుతున్నారు. చిన్నారుల్లోనూ ఈ లక్షణాలు ఉన్న వారికి సంఖ్య పెరగడం ఆందోళన కలగిస్తోంది. ఒకప్పుడు వృద్ధులకు వినికిడి సమస్య ఉండేది. ఇప్పుడు వయస్సు సంబంధం లేకుండా ఈ వ్యాధి బారిన పడుతున్న రోగుల సంఖ్య పెరుగుతోంది.

✦ దాదాపు చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు సెల్‌ఫోన్ల వాడకం పెరిగిపోయింది. కొందరు ఇయర్‌ఫోన్స్ ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. చెవికి సంబంధిత సమస్యలు వచ్చిన వెంటనే ఆసుపత్రిలో చూపించుకోవాలని సూచిస్తున్నారు. 80 డిసెబుల్‌కు మించి శబ్దం ఆలకిస్తే చెవిలో కర్ణభేరి దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.



అనకాపల్లిలో వినికిడి పరీక్ష చేస్తున్న వైద్యులు

అప్రమత్తంగా ఉండాలి



చెవిలో చాలా సున్ని తమైనవి ఉంటాయి. అధిక శబ్దం వింటే ఇవి దెబ్బతినే ప్రమాదం ఉంది. డీజే సౌండ్స్ అధికంగా పెడుతున్నారు. దీనివల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. చెవికి సంబంధిత సమస్యలతో ఆసుపత్రికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. శబ్దాలు ఎక్కువగా ఉన్న చోట చెవికి దూది పెట్టుకోవడం వంటి రక్షణ చర్యలు తీసుకోవాలి. చెవి నుంచి నారి కారినా పోటు వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చూపించాలి. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం పరికరాలను సమకూర్చారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తున్నాం. – డాక్టర్ ఫరుద్దీన్, ఈఎన్‌టీ వైద్యులు, జిల్లా ఆసుపత్రి

ఉచితంగా పరికరాలు



చెవుడు సమస్యతో బాధపడుతున్న వారికి స్క్రీనింగ్ పరీక్ష చేసి ఉచితంగా పరికరాలను అందించేలా చొరవ చూపుతున్నాం. వయస్సులో సంబంధం లేకుండా పరీక్ష చేసుకోవచ్చు. దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడితో పరీక్ష అనంతరం చెవికి సంబంధించి వైద్యం, శస్త్రచికిత్సలను ఉచితంగా చేస్తున్నాం. సకాలంలో వైద్యం పొందితే చెవుడు బారిన పడకుండా ఉండొచ్చు. – డాక్టర్ ప్రశాంతి, ఎన్‌సీడీ పీవో, అనకాపల్లి

పోక్సో కేసులో యువకుడి అరెస్టు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: బాలికను ప్రేమించాలని వేధింపులకు పాల్పడిన యువకుడిని మూడో పట్టణ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రైల్వేన్యూకాలనీకి చెందిన ముస్తఫా ఖాన్ (20) మురళీనగర్‌కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని వెంటపడుతూ తనను ప్రేమించాలని వేధించేవాడు. ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పడంతో వారు అతనిపై ఈనెల 25న మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సి.ఐ. రమణయ్య కేసు నమోదు చేసి శనివారం ఆ యువకుడిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. అతనిపై పోక్సో కేసు నమోదు చేశారు. ముస్తఫాఖాన్ ఓ ఆహార సరఫరా సంస్థలో పార్సిల్‌బాయ్‌గా పనిచేస్తున్నాడు.

కత్తితో దాడి.. భర్తపై కేసు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: భార్యపై కత్తి విసిరిన భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేశ్ చెప్పారు. స్థానిక కొత్తవీధికి చెందిన కిల్లాడ బాజ్జి (35) తనతో గొడవపడి కత్తితో దాడి చేశాడని అతడి భార్య ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.

'టెట్'కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జిల్లాలో అక్టోబరు 3 నుంచి 21 వరకు నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని ఏడు కేంద్రాలు, అనకాపల్లి జిల్లాలో ఒక కేంద్రం కలుపుకొని 8 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. వీటికి ప్రత్యేక అధికారులు, స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో 60,574 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈనెల 22న హాల్‌టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఫొటో లేని హాల్ టికెట్‌తో వచ్చే అభ్యర్థులను పరీక్షా కేంద్రాల వద్ద ఫొటోతో కూడిన గుర్తింపు పత్రం, తాజా ఫొటోను పరిశీలించి అనుమతించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన దివ్యాంగుల కోసం అదనంగా 50 నిమిషాల సమయం కేటాయించినట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణలో అనుమానాల నివృత్తికి ఉదయం 7.30గంటల నుంచి రాత్రి 7గంటల వరకు కమాండ్ కంట్రోలు రూమ్ పనిచేస్తుందని వివరించారు. డీఈఓ చంద్రకళ, ఎస్‌ఎస్‌ఏ ఏపీసీ బి.శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఊడిపడిన ఐసీపీఎస్ కార్యాలయ సీలింగ్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖలోని జిల్లా సమగ్ర బాలల సంరక్షణ విభాగం(ఐసీపీఎస్) కార్యాలయంలోని పైకప్పు(సీలింగ్) ఒక్కసారిగా ఊడిపడిపోయింది. గత కొంతకాలంగా సీలింగ్ నిర్వహణ ప్రమాదకరంగా మారినా ఎవరూ పట్టించుకోలేదు. శుక్రవారం రాత్రి సీలింగ్ పెచ్చులూడి పడటంతో కిందనే ఉన్న బల్లలు దెబ్బతిన్నాయి. ఆ సమయంలో కార్యాలయంలో ఎవరూ లేకపోవటంతో ప్రమాదం తప్పింది. సిబ్బంది శనివారం ఉదయం కార్యాలయానికి వచ్చి చూసేసరికి ఈ సీలింగ్ ఊడి కిందపడి ఉంది.

డివైడర్‌పైకి దూసుకెళ్లిన బస్సు



డివైడర్ పై ఉన్న ఆర్టీసీ

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి ఆర్టీసీ అద్దె బస్సు స్టీరింగ్ పట్టేయడంతో విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టి డివైడర్ పైకి దూసుకెళ్లింది. ఆర్టీసీ డిపో సహాయ మేనేజర్ రవిచంద్ర కథనం ప్రకారం.. అనకాపల్లి నుంచి నర్సీపట్నం ప్రయాణికులతో బయల్దేరిన ఆర్టీసీ అద్దె బస్సు పూడిమడక రహదారి రాణిగారి తోట కూడలికి చేరుకునే సరికి స్టీరింగ్ పట్టేసింది. దీంతో రహదారి మధ్యలో ఉన్న స్తంభాన్ని ఢీ కొట్టింది. అదృష్టవశాత్తు ఆ స్తంభం డివైడర్‌పై పడింది. అనంతరం బస్సు కూడా డివైడర్ మీదకు వెళ్లి నిలిచిపోయింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

చెరకు టన్నుకు రూ.3151 మద్దతు ధర

మహాజన సభలో కలెక్టర్ వెల్లడి


ప్రసంగిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

చోడవరం, న్యూస్‌టుడే: గోవాడ చక్కెర కర్మాగారం అభివృద్ధికి మహాజన సభలో రైతులు, ప్రజాప్రతినిధులు చేసిన సూచనలను నివేదిక రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పర్సన్ ఇన్‌ఛార్జి, కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కర్మాగారాన్ని గాడిలో పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలపై అఖిలపక్ష కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గోవాడ చక్కెర కర్మాగారం ఆవరణలో శనివారం మధ్యాహ్నం ఏర్పాటైన మహాజన సభకు ముఖ్య అతిథిగా ప్రసంగించారు. 2024-25 గానుగాట కాలానికి చెరకు సరఫరా చేసే రైతులకు టన్నుకు రూ.3,151 మద్దతు ధర చెల్లిస్తామన్నారు. అదనపు ఆదాయం వచ్చేలా ఉప ఉత్పత్తుల తయారీపై దృష్టిసారించి ముందుకెళ్లాలని తీర్మానం చేశారు. కర్మాగారం మనుగడ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం నిర్ణయించారు. ఇందుకు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు సానుకూలత వ్యక్తం చేశారు. మృతి చెందిన చెరకు రైతుల కుటుంబాలకు బీమా పరిహారం చెల్లించక పోవడంపై పలువురు విచారం వ్యక్తం చేశారు. టన్నుకు రూ.3,500 ధర వచ్చేలా కూటమి పెద్దలతో కలిసి కృషిచేస్తానని గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన బత్తుల తాతయ్యబాబు చెప్పారు. కొత్త వంగడాల సాగు పెరిగేలా రైతులకు ఉచితంగా విత్తనం ఇవ్వాల్సిన అవసరముందని మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎస్ఎన్ రాజు, చెరకు రైతులు గూనూరు సూర్యనారాయణ, శిరిగిరిశెట్టి చినవెంకయ్యదొర, భీశెట్టి సింహాచలం, తనకల జగన్, బూరె బూబురావు తదితరులు మాట్లాడారు. అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణుడు, కేన్ సహాయ కమిషనర్ లోకేష్, కర్మాగారం ఎండీ సన్యాసినాయుడు, సీడీసీ ఛైర్మన్ సుంకరి శ్రీను, నాయకులు ఆనందేశ్వరరావు, ఏవీ సత్యారావు, తమ్మునాయుడు తదితరులు పాల్గొన్నారు.


మహాజన సభకు హాజరైన రైతులు

రైతులకు సత్కారం

గోవాడ కర్మాగారానికి అత్యధికంగా చెరకు సరఫరా చేసిన ముగ్గురు రైతులకు యాజమాన్యం సన్మానించింది. మహాజన సభ వేదికపై గవరవరానికి చెందిన దువ్వారి రాజారాం, పీఎస్ పేటకు చెందిన రెడ్డి రామావతారం, ఒమ్మలికి చెందిన గొర్లె వెంకటరావును సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణుడు, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, గృహ నిర్మాణ సంస్థ ఛైర్మన్ బత్తుల తాతయ్యబబు, మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీవీఎస్ఎన్ రాజు, కర్మాగారం ఎండీ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ


దర్శనం చేసుకుంటున్న భక్తులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న ఆలయం శనివారం భక్తులతో రద్దీగా మారింది. పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఇక్కడి గణపతి విగ్రహం, ధ్వజస్తంభం, మెట్ల మార్గంలో పూజలు చేశారు. దీంతో పాటు నిజరూపాన్ని దర్శించుకుని అనంతరం ఉత్సవమూర్తులు, వేణుగోపాల స్వామి, ఆండాళ్లమ్మవారి సన్నిధిలో పూజలు చేశారు. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు స్వామివారికి అభిషేకం, నిత్యార్చన గావించారు. దూర ప్రాంతాలనుంచి వచ్చినవారు మధ్యాహ్నం వరకు ఇక్కడే ఉన్నారు.

అనకాపల్లిలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలి



ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ బాబు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లిలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వి.జాన్సన్‌బాబు కోరారు. ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా భగత్‌సింగ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ముందుగా పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్య కనుమరుగు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యా సంస్థల ఆధిపత్యం పెరుగుతోందన్నారు. అనకాపల్లిలో విద్యార్థులకు అవసరమైన స్థాయిలో వసతి గృహాలు లేవన్నారు. జిల్లా అధ్యక్షుడు బి.బాబ్జీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు బాలేపల్లి వెంకటరమణ, రాజాన దొరబాబు, షేక్ మస్తాన్, నాగభూషణం, జి.ఫణీంద్రకుమార్, జగదీష్, సతీష్, శ్రీను, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యాలయాల్లో ఖాళీల భర్తీకి చర్యలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: కస్తూర్బా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధనా, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని డీఈఓ ఎం.వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. బోధన సిబ్బందిని ఒప్పంద ప్రాతిపదికన, బోధనేతర సిబ్బందిని పొరుగు సేవల ప్రాతిపదికన ఏడాది కాలానికి భర్తీ చేస్తామన్నారు. జిల్లాలో మొత్తం 29 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు వచ్చే నెల 10లోగా లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. దరఖాస్తు రుసుం రూ.250 చెల్లించాలన్నారు. ఓపెన్ కేటగిరీ అభ్యర్థులు వయస్సు 18 నుంచి 42 ఏళ్లు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 ఏళ్లు, దివ్యాంగులకు 10ఏళ్లు వయోపరిమితి సడలింపు ఉందన్నారు.

'మాచ్‌ఖండ్'లో అంతరాయం


ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా, ఒడిశా రాష్ట్రాల ఉమ్మడి నిర్వహణలో ఉన్న మాచ్‌ఖండ్ జలవిద్యుత్కేంద్రంలో శనివారం విద్యుదుత్పత్తికి అంతరాయం కలిగింది. ప్రాజెక్టులోని స్విచ్‌యార్డ్‌లో శనివారం ఉదయం 11 గంటల సమయంలో విశాఖ ఫీడర్-2కు చెందిన సీవీటీ పేలిపోయింది. ఫీడర్‌లో హెచ్చుతగ్గుల వల్ల ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో మూడు, ఆరు నంబర్ల జనరేటర్లలో ఉత్పత్తి నిలిచిపోయింది. సిబ్బంది, ఇంజినీర్లు పేలిపోయిన సీవీటీని పరిశీలించారు. మరమ్మతుల అనంతరం దశలవారీగా మూడు, ఆరో నంబరు జనరేటర్లను వినియోగంలోకి తీసుకొచ్చి 40 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తిని పునరుద్ధరించినట్లు ప్రాజెక్టు వర్గాలు తెలిపాయి.

ఉజ్వల భవిష్యత్తుకు నవోదయ పాఠశాలలు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

జాతీయ విద్యా విధానంలో నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను ప్రతిభావంతులుగా జవహర్ నవోదయ విద్యాలయాలు తీర్చిదిద్దుతున్నాయి. అధునాతన పద్ధతుల్లో బోధన అందిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణను అలవరుస్తున్నాయి. ఈ పాఠశాలలో ఆరో తరగతిలో చేరితే ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా విద్య పొందొచ్చు. 2025-26లో ఆరో తరగతిలో చేరడానికి ప్రవేశ పరీక్ష ప్రకటన జారీ చేసింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నవోదయ విద్యాలయ సమితి వీటిని నిర్వహిస్తుంది.

✦ ఈ విద్యాలయాల్లో నామమాత్రపు రుసుంతో బోధన అందిస్తారు. క్రీడలు, పాటలు, ఈత, కంప్యూటర్ విద్య, ఎన్‌సీసీ కూడా ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఈ పాఠశాలలో త్రిభాషా సూత్రం అమలు చేస్తారు. తెలుగు, ఆంగ్లం, హిందీ భాషలపై విద్యార్థులకు పట్టు లభిస్తుంది. వీటిలో చేరేందుకు పోటీ ఎక్కువగా ఉండటంతో పిల్లలకు నాలుగో తరగతి చదుతున్నప్పటి నుంచే ప్రత్యేక శిక్షణను ఇప్పిస్తున్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే తప్పనిసరిగా నవోదయ విద్యాలయంలో సీటు దక్కించుకోవచ్చు.


సహపాఠ్య కార్యక్రమాల్లో విద్యార్థులు


నవోదయ పాఠశాల

✦ నవోదయ విద్యాలయాల 2025-26 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో ప్రవేశానికి ఆగస్టులో ప్రకటన వెలువడింది. ఆంధ్రలో 15 విద్యాలయాలు ఉన్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఇప్పటికే రెండుసార్లు దరఖాస్తు చేసేందుకు గడువు తేదీని పొడిగించారు. అక్టోబర్ 3తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష వచ్చే ఏడాది జనవరి 18న జరగనుంది. ఫిబ్రవరిలో ఫలితాలు విడుదల అవుతాయి.

ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష

ప్రవేశ పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో 100 మార్కులకుగాను 80 ప్రశ్నలు. ప్రశ్నలన్నీ అబ్జెక్టివ్ విధానంలో ప్రతి ప్రశ్నకు 1.25 మార్కులు కేటాయిస్తారు. ఇందులో 40 ప్రశ్నలు మేధాశక్తి (మెంటల్ ఎబిలిటి) 50 మార్కులు, 20 ప్రశ్నలు అంక గణితం (అర్థమెటిక్) 25 మార్కులు, 20 ప్రశ్నలు ఆంగ్ల భాషకు సంబంధించి 25 మార్కులుగా కేటాయిస్తారు. పరీక్షా సమయం రెండు గంటలు ఉంటుంది. జిల్లాలోని అన్ని ప్రధాన కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేస్తారు.

పుట్టిన తేదీ ప్రకారం అర్హత

నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకొనే ఆసక్తి గల విద్యార్థులు ఆయా ప్రాంతాల్లో మూడు, నాలుగు తరగతులు చదివి ఉండాలి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఐదో తరగతి చదువుతుండాలి. 2013 మే 1 నుంచి 2015 జులై 31 మధ్య జన్మించిన వారై ఉండాలి.

రిజర్వేషన్లు ఇలా: గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 75 శాతం, పట్టణ విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించారు. దివ్యాంగులకు 3 శాతం, ఎస్సీ- 15, ఎస్టీ- 7 శాతం రిజర్వేషన్ ఉంది. బాలికలకు 33 శాతం సీట్లు కేటాయిస్తారు.

దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనే..

నవోదయ విద్యాలయాలలో వచ్చే విద్యా సంవత్సరంలో ఆరోతరగతి ప్రవేశాలకు ఐదో తరగతి చదువుతున్న విద్యార్థుల నుంచి అంతర్జాలంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవోదయ విద్యాలయాల అధికారక వెబ్‌సైటు www.navodaya.gov.in నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకుని వివరాలను పూర్తి చేయాలి. విద్యార్థి ఫోటో, సంతకం, తండ్రి సంతకం తప్పనిసరిగా చేయాలి. పూర్తి చేసిన దరఖాస్తును తిరిగి వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయాలి. ఇతర వివరాలను నమోదు చేయాలి.

విద్యతో పాటు సహపాఠ్య కార్యక్రమాలు

నవోదయ విద్యాలయాల ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణతను సాధించిన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తారు. బాల, బాలికలకు వేర్వేరుగా వసతిగృహాలు ఉంటాయి. భోజన వసతి కల్పిస్తారు. ఉచిత విద్య, సీబీఎస్ఈ సిలబస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, ఇతర సదుపాయాలన్నీ విద్యార్థులకు అందిస్తారు. ఉన్నత విద్యార్హత, అనుభవం ఉన్న ఉపాధ్యాయులతో విద్యా బోధన ఉంటుంది. కంప్యూటర్ విద్య, క్రీడలు, యోగా, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర వాటిపై ప్రత్యేక శిక్షణ ఉంటుంది.

సిలబస్ ప్రకారం చదివితే సీటు సులభమే



ప్రణాళికతో చదివితే నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించడం సులభమే. గణితం, మెంటల్ ఎబిలిటీ, ఆంగ్లంపై ప్రతి రోజు సాధన చేసేవాడిని. మాదిరి ప్రశ్నాపత్రాలను ఎక్కువగా చేస్తూ ఉండాలి. నాకు పాఠశాలలో ఉపాధ్యాయులు సందేహాలను నివృత్తి చేసేవారు. సిలబస్‌ను క్రమబద్ధంగా చదివితే తప్పనిసరిగా సీటు సాధించొచ్చు. ప్రవేశ పరీక్షకు నాలుగు నెలలు సమయం ఉంది. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.

– ఎస్.యుగేందర్, తొమ్మిదో తరగతి, నవోదయ పాఠశాల, విశాఖపట్నం

తాడే ఆధారం.. తప్పని జీవనపోరాటం

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీతపల్లి వాగులో ప్రవాహ ఉధృతి తగ్గడం లేదు. దీంతో సీతపల్లి వాగు ఆవల వైపున ఉన్న గుంపెనపల్లి, లక్ష్మీపురం గ్రామాల గిరిజనులు సుమారు రెండు నెలలుగా వాగు దాటలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ పనులకు సైతం బయట ప్రాంతాలకు వెళ్లాలంటే వాగు దాటాల్సిన పరిస్థితి. అత్యవసర పనులపై వెళ్లాలంటే సాహసం చేసి తాళ్ల సాయంతో వాగును దాటుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ఇక గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్న వారిని వి.రామన్నపాలెం వద్ద వాగుపై ఏర్పాటుచేసిన తాళ్లవంతెన పై నుంచి బయట ప్రాంతాలకు తీసుకువెళ్తున్నామన్నారు.


సీతపల్లి వాగు దాటుతున్న గుంపెనపల్లి గిరిజనుడు

దేవాదాయశాఖ ఏసీగా బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ జిల్లా సహాయ కమిషనర్ (ఏసీ)గా టి.అన్నపూర్ణ శనివారం ఉదయం టర్నర్‌చౌల్ట్రీ ఆవరణలోని ఏసీ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా ఏసీగా పనిచేస్తూ బదిలీపై ఆమె విశాఖ వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న శిరీషను విజయనగరం జిల్లాకు బదిలీ చేశారు. 1991లో దేవాదాయశాఖలో జూనియర్ సహాయకురాలిగా చేరిన ఆమె అంచెలంచెలుగా ఉద్యోగోన్నతులు పొందుతూ 2019లో సహాయ కమిషనర్ స్థాయికి ఎదిగారు. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల సహాయ కమిషనర్‌గా పనిచేశారు.

305 కేజీల గంజాయి పట్టివేత


నిందితుడి అరెస్ట్ చూపుతున్న సీఐ కుమారస్వామి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఓ గంజాయి కేసుకు సంబంధించి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని సీఐ కుమార స్వామి శనివారం అరెస్టు చేశారు. గతేడాది నవంబర్ 4న కాగిత టోల్‌గేట్ వద్ద 305 కేజీల గంజాయిని అప్పటి పోలీసులు పట్టుకున్నారు. ఇందులో డ్రైవర్‌ను అరెస్ట్ చేయగా, ప్రధాన నిందితుడు రోలుగుంట మండలం బీబీపట్నానికి చెందిన ఆదిరాజుల నాయుడు తప్పించుకున్నాడు. ఇతడు అడ్డురోడ్డు వస్తున్నాడన్న విషయం తెలుసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఎస్సై సన్నిబాబు పాల్గొన్నారు.

గనులు, భూగర్భశాఖ అధికారి లేనట్లేనా?



జిల్లా గనులు, భూగర్భశాఖ కార్యాలయం

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా గనులు, భూగర్భ(మైనింగ్స్) శాఖ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో గనులు, భూగర్భశాఖ అధికారిగా గతంలో పనిచేసిన ఎస్.ఎన్ రాజునే మళ్లీ నియమించారు. జిల్లాలో పనిచేయడానికి ఇష్టం లేక ఆయన విశాఖ జిల్లా విజిలెన్స్ అధికారిగా డిప్యూటేషన్‌పై అక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు. తాజాగా జరిగిన సాధారణ బదిలీల్లో మళ్లీ ఆయన్నే నియమించడంతో బాధ్యతలు స్వీకరించకుండానే సెలవుపై వెళ్లినట్లు సమాచారం. ప్రస్తుతం జిల్లాలో గనులు, భూగర్భ(మైనింగ్స్) శాఖ అధికారి పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం ఏర్పాట్లలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేస్తున్న వాహనాలను సబ్ కలెక్టర్ ఇటీవల సీజ్ చేశారు. జిల్లా మైనింగ్ అధికారిని సంప్రదించి పరిష్కారం కోసం వారం రోజులుగా ప్రైవేటు వాహనదారులు తిరుగుతున్నా ఉపయోగం లేదు.

శిక్షణ ఐపీఎస్‌ల బృందం పోర్టు సందర్శన

విశాఖపట్నం, న్యూస్‌టుడే: భారత్ దర్శన్‌లో భాగంగా నార్త్ ఈస్ట్రన్ పోలీస్ అకాడమీ డిప్యూటీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనేమిచంద్‌బాజియా ఆధ్వర్యంలో 15 మంది శిక్షణ ఐపీఎస్‌ల బృందం శనివారం విశాఖ పోర్టును సందర్శించింది. పోర్టు అధికారులు ఈ బృందానికి సాదరంగా స్వాగతం పలికారు. పోర్టులో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు, ఎగుమతులు, దిగుమతులు, వ్యాపార అవకాశాలు వంటి అంశాలను వివరించారు. పోర్టు ఇచ్చిన ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలిపారు.


పోర్టు ఆవరణలో శిక్షణ ఐసీఎస్‌లు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	107	98
లైవ్	129	118
డ్రెస్‌డ్	187	206
స్కిన్‌లెస్	213	216

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా, రామచంద్ర, పరిసాయి, సత్యనారాయణ స్క్రీన్-1, వెంకటేశ్వర: **దేవర**
శ్రీ సత్య: **జెంటిల్‌మేన్**
సత్యనారాయణ స్క్రీన్-2: **మత్తు వదలరా**
శిరిసాయి: **సత్యం సుందరం**
అచ్యుతాపురం, న్యూస్‌టుడే:
శ్రీబాలాజీ విజిత్ సినిమా స్క్రీన్-1లో **సత్యం సుందరం**, స్క్రీన్-2లో **దేవర**

నిబంధనలు తప్పనిసరి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని అనకాపల్లి మహిళా స్టేషన్ సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ కోరారు. అనకాపల్లి ఎంఏఎంఏల్ కళాశాలలో అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. 18 ఏళ్ల దాటిన వారంతా లైసెన్స్ పొందిన తరవాతే వాహనాన్ని నడపాలని కోరారు. లేకుంటే అపరాధ రుసుములు, శిక్షలకు బాధ్యులయ్యే అవకాశం ఉందని వారు హెచ్చరించారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

వరహాకు పోటెత్తిన వరద

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతోపాటు, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు వరాహానదిలోకి చేరడంతో నీటి ఉద్ధృతి భారీగా పెరిగింది. ఎస్.రాయవరం మండలం దార్లపూడి నుంచి బంగారమ్మపాలెం వరకు నీరు పరవళ్లు తొక్కుతుంది. సాగునీటి కాలువల్లో నీటి ఉద్ధృతి పెరిగి, లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరుతోంది.



వమ్మవరం గ్రోయిన్‌పై ఉద్ధృతి

రోడ్డు ప్రమాదాల్లో విగతజీవులుగా యువత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

నక్కపల్లి మండలం ఉద్దండపురం జాతీయ రహదారి వద్ద బైక్‌పై వెళ్తున్న ముగ్గురు యువకులు ముందు వెళ్తున్న లారీని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

విశాఖపట్నం కంచరపాలెం జాతీయ రహదారిపై అమిత వేగంతో వెళ్తున్న బైక్ ప్రమాదానికి గురవడంతో ఇద్దరు యువకులు మృతిచెందగా మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.



ప్రచారం చేస్తున్న పోలీసులు

జనవరి నుంచి సెప్టెంబరు వరకు అనకాపల్లికి చెందిన 86 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరికి జరిమానా విధించి వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు.

జిల్లాలో 2022లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 339 మంది, 2023లో 294 మంది మృతిచెందారు. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబరు వరకు జరిగిన ప్రమాదాల్లో 221 మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదాల్లో అధిక సంఖ్యలో యువతే ఉండడం కుటుంబ సభ్యుల్లో తీరని వేదనను మిగులుస్తోంది.

ఇలా యువకులు ద్విచక్ర వాహనాలను వేగంగా నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మైనర్లు వాహనాలు నడుపుతూ అనకాపల్లిలో ఎక్కువగా పోలీసులకు పట్టుబడుతున్నారు. జరిమానాలు విధిస్తున్నా మార్పు రావడంలేదు. అనకాపల్లిలో ట్రాఫిక్ పోలీసులు వీరి తల్లిదండ్రులను పిలిచి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. మార్పు రాకపోవడం పోలీసులను విస్మయానికి గురిచేస్తుంది. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో బైకులు నడుపుతూ యువత ప్రమాదాలకు గురవుతున్నారు. అనకాపల్లి పట్టణంలో వారం రోజులు ప్రత్యేక డ్రైవ్ చేసి వాహనాలు నడిపే వారిని పరిశీలిస్తే 50 మంది వరకు 18 లోపు ఉండే వయసు గల వారు పోలీసులకు పట్టుబడ్డారు.

చిన్నారుల చేతికి వాహనాలా?

మైనర్లకు అధిక సీసీల ఉండే బైకుల తల్లిదండ్రులు ఇవ్వడం ప్రమాదాలకు ప్రధాన కారణం. 18 ఏళ్ల నిండి లైసెన్సు ఉన్న వారికి ద్విచక్రవాహనాలు ఇచ్చి నిబంధనల మేరకు వాహనాలు నడిపేలా చూడాలి. కాని వీటిపై ముగ్గురు ప్రయాణించడం, అమితవేగం, శిరస్త్రాణం ధరించకపోవడం ఇలా ఎన్నో ప్రమాదాలకు కారణంగా నిలుస్తున్నాయి. నిబంధనలు పాటించాలని పోలీసులు ప్రచారం చేస్తున్నా పూర్తిస్థాయిలో రావడం లేదు.

యువత నడిపే బైకులు 200 సీసీ కంటే అధికంగా ఉన్నవే ఉన్నాయని పోలీసులు చెబుతున్నారు. వీటిని అమితవేగంతో నడపడంతో స్థానికంగా ఉండే రహదారులపై ప్రమాదాలు ఎదురవుతున్నాయి. వాహనాలను ఓవర్‌టేక్ చేసేందుకు వేగ నియంత్రణ కోల్పోవడంతో చేతికి అందొచ్చే కొడుకులు విగతజీవులుగా మారి తల్లిదండ్రులకు కడుపుకోతను మిగులుస్తున్నారు.



బాలురకు కౌన్సెలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం



రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ పరంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మైనర్లు వాహనాలు నడపడంతో ప్రమాదాలు పెరుగుతున్నాయి. అనకాపల్లిలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి వీరిని గుర్తించి తల్లిదండ్రులకు పిలిచి కౌన్సెలింగ్ ఇస్తాం. అమిత వేగం, మద్యం తాగి వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఎక్కువ శబ్దం ఇచ్చే సెలెన్సర్లను తొలగిస్తున్నాం.
– ఎం.వెంకట నారాయణ, ట్రాఫిక్ సీఐ, అనకాపల్లి

పక్కా గృహాల మంజూరులో అక్రమాలు

ఎలమంచిలి, మునగపాక, కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన జగనన్న కాలనీలు, వ్యక్తిగత గృహాల మంజూరులో అక్రమాలు జరిగాయని వాటిపై సమగ్ర విచారణ చేసి అక్రమాలకు పాల్పడినపై చర్య తీసుకోవాలని కూటమి నాయకులు డిమాండ్ చేశారు. మునగపాకలో శనివారం వెలుగు ఏపీఎం సీహెచ్.కొండమ్మ అధ్యక్షతన 'మన ఇల్లు.. మన గౌరవం' కార్యక్రమంలో తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసిలినాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, మండల జనసేన అధ్యక్షుడు టెక్కలి పరశురామ్, గ్రామతెదేపా అధ్యక్షుడు దాడి శివ మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరు చేసిన గృహాల చెల్లింపుల్లో అవకతకలు జరిగాయన్నారు. సొంత స్థలాలు ఉన్న వారికి 83 మందికి పక్కాగృహాలు మంజూరుచేశామని వారిలో 50మంది గృహాలు నిర్మాణం పూర్తి చేశారని అధికారులు చెబుతున్నారు. గృహ నిర్మాణాల్లో భారీ కుంభకోణం జరిగిందన్నారు. సమగ్ర విచారణ జరిపి అక్రమాలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

▼ఇళ్లు లేని వారంతా ప్రభుత్వం అందించే పథకంలో పక్కా గృహాలు నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు కోరారు. కొక్కిరాపల్లి సచివాలయంలో లబ్ధిదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కొత్తూరు లేఅవుట్‌లో లబ్ధిదారులతో సర్పంచి సప్పారపు లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శి సుభాష్, వార్డు సభ్యుడు తాడి చక్రవర్తి సమావేశమయ్యారు.

కోటవురట్ల, ఎస్.రాయవరం, నక్కపల్లి, న్యూస్‌టుడే: కోటవురట్ల జగనన్న కాలనీని ప్రత్యేకాధికారిణి ఉదయశ్రీ, ఎంపీడీఓ కాశీ విశ్వనాథరావు, అధికారులతో కలిసి పరిశీలించారు. గెడ నీరు కాలనీలోకి రావడంతో, దారులన్నీ బురదగా మారుతున్నాయని తెదేపా మండల కమిటీ అధ్యక్షులు జానకీ శ్రీను అధికారుల దృష్టికి తెచ్చారు. దార్లపూడి లేఅవుట్‌లో ప్రత్యేకాధికారిణి సుబ్బలక్ష్మి పర్యటించారు. నక్కపల్లి, రాజయ్యపేట, ఉపమాక, తదితర గ్రామాల్లో ప్రత్యేకాధికారి ప్రభాకరరావు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, ఎంపీడీఓ డి.సీతారామరాజు, తహసీల్దార్ ఎస్.వి.అంబేడ్కర్ తదితరులు ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు



అధికారులను ప్రశ్నిస్తున్న నాయకులు

అ వీ ఇ వీ



నినాదాలు చేస్తున్న నాయకులు

యువతకు భగత్‌సింగ్ స్ఫూర్తి

అచ్యుతాపురం, ఎలమంచిలి, న్యూస్‌టుడే: భగత్‌సింగ్‌ను యువత స్ఫూర్తిగా తీసుకొని విద్యా, ఉపాధి అవకాశాల కోసం పోరాటాలు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కూండ్రపు సోమునాయుడు పిలుపునిచ్చారు. మోసయ్యపేట, కొత్తూరు గ్రామాల్లో భగత్‌సింగ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము, శెట్టి మహాలక్ష్మినాయుడు, తిరుపతిరావు, వెంకటరావు, దమ్ముచండి తదితరులు పాల్గొన్నారు. ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్ సేవలను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివాజీ, కార్యదర్శి ఎం.రమణ, బాలాజీ కొనియాడారు.

గౌరీ పీఏసీఎస్ డివిడెంట్ 7.5 శాతం

అనకాపల్లి: గవరపాలెంలోని గౌరీ పీఏసీఎస్ సభ్యులకు 2023-24 సంవత్సరానికి డివిడెంట్‌గా 7.5 శాతం చెల్లించాలని నిర్ణయించారు. సంఘ ఆవరణలో శనివారం నిర్వహించిన మహాజన సభలో ఈమేరకు తీర్మానం చేశారు. ముందుగా సంఘ వ్యవస్థాపకులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీవీ రమణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పర్సనల్ ఇన్‌ఛార్జి డీఏవీ రామారావు మాట్లాడుతు సంఘం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు.

'తిరుపతి ప్రసాదంతో రాజకీయాలా'

అచ్యుతాపురం, ఎలమంచిలి, మునగపాక, నక్కపల్లి, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి ప్రసాదం విషయంలో ఆధారాలులేని ఆరోపణలు చేయడం మంచిదికాదని మాజీ ఎమ్మెల్యే యూవీ.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. వెదురువాడ రామాలయం, నాగులాపల్లి, చూచుకొండ, తిమ్మరాజుపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఆయన పూజలు నిర్వహించారు. ఎలమంచిలి వెంకన్న ఆలయంలో పార్టీ నాయకులు పూజలు చేశారు. గాంధీనగరం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మలసాల భరత్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఉపమాక ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు.

సేవలు ప్రశంసనీయం

అచ్యుతాపురం: హరిపాలేనికి చెందిన రంగస్థల నటుడు, దర్శకుడు శరగడం రామఅప్పారావు సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. నాయకులు సుందరపు సతీష్‌కుమార్, దేశంశెట్టి శంకరరావు, కోన బుజ్జి, సూర్యనారాయణ, పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న నాయకులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే:
?: అనకాపల్లి గుండాల రహదారి గోతులుగా మారింది. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు.
– సింధు, అనకాపల్లి
✓: రహదారి మరమ్మతులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. – ప్రభు, ఆర్అండ్‌బీ ఏఈ, అనకాపల్లి

రైతులను వ్యాపారవేత్తలుగా చేయడమే లక్ష్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందని భారతీయ కిసాన్ సంఘ్ ప్రధాన కార్యదర్శి జలగం కుమారస్వామి అన్నారు. అనకాపల్లిలో అనకాపల్లి, శ్రీకాకుళం విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాల నుంచి వచ్చిన రైతు ఉత్పత్తిదారుల సంఘాల స్టాల్స్‌ను ఏర్పాటుచేశారు. రెండు రోజుల పాటు సేల్‌మేళాను శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోఆధారిత వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చి కల్తీలేని సరకులు ప్రజలు అందించేలా చొరవ చూపుతున్నట్లు తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం ఛైర్మన్ బీవీ శ్రీరామ్మూర్తి, సీనియర్ శాస్త్రవేత్త శైలజ, దాట్ల సుబ్రహ్మణ్యం, శాస్త్రవేత్త అశోక్‌కుమార్, భాజపా జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, నరసింహాచార్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుమారస్వామి

పోషకాహారం తప్పనిసరి

కశింకోట, న్యూస్‌టుడే: తల్లీబిడ్డల ఆరోగ్యానికి పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సీడీపీవో ప్రభావతి అన్నారు. తాళ్లపాలెం క్లస్టర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భిణులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. నాయకులు కాయల మురళీధర్, గొంతిన శ్రీనివాసరావు, బుదిరెడ్డి చిన్న, కర్రి వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపాలెంలో సామూహిక సీమంతాలు

వసతులు మెరుగుపరచాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: బాలికల వసతి గృహాల్లో వసతులు మెరుగు పరచాలని సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ సూచించారు. శనివారం ఎలమంచిలిలోని బాలికల వసతి గృహాన్ని జడ్జి తనిఖీ చేశారు. విద్యార్థులకు పెడుతున్న భోజనం చూశారు. స్నానాల గదులకు, మరుగుదొడ్లకు తలుపులు లేని వాటికి వెంటనే వేయించాలని ఆదేశించారు. విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నిర్భయంగా చెప్పాలని కోరారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



వివరాలు సేకరిస్తున్న సబ్‌జడ్జి విజయ

కల్వర్టుకు తాత్కాలిక మరమ్మతులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేట సమీపంలో దెబ్బతిన్న కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఏఈ పద్మిని శనివారం తెలిపారు. ఈ రోడ్డులో కల్వర్టు దెబ్బతినడంతో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. నిధులు రాగానే శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు.

ప్రతి సమస్యను అధికారులకు ఆపాదించొద్దు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి సమస్యకు అధికారులను నిందించడం సరికాదని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసర్వే పేరుతో గత ప్రభుత్వంలో భూసమస్యలే అధికంగా ఉన్నాయని సభ్యులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సిద్దా నూకేశ్వరరావు పులపర్తి రైతు సేవా కేంద్రంలో యూరియా ఇవ్వడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఏఓ మోహనరావును ప్రశ్నించగా ఇప్పటికే 25 టన్నుల యూరియా పులపర్తి నుంచే సరఫరా చేశామని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే నూకేశ్వరరావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. ఎంపీపీ గోవింద్, వైస్ ఎంపీపీ రాజాన శేషు, ఎంపీడీవో, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్

విద్యార్థి దశలోనే పర్యావరణంపై అవగాహన

అచ్యుతాపురం, కశింకోట, మునగపాక, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతగా తీసుకోవాలని స్పందించే హృదయం వ్యవస్థాపకులు ఏవీఎన్.మూర్తి పిలుపునిచ్చారు. అచ్యుతాపురం మండలం హరిపాలెం, కశింకోట మండలం బయ్యవరం ఉన్నతపాఠశాలల్లో శనివారం విద్యార్థులతో మొక్కలను నాటించారు. దుస్తులతో తయారుచేసిన సంచులను సంస్థ ప్రతినిధులు పంపిణీ చేశారు. హెచ్‌ఎంలు శ్రీపాద రవి, సునీత తదితరులు పాల్గొన్నారు. మునగపాక ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు సంస్థ గౌరవాధ్యక్షులు కేవీ రమణ అవగాహన కల్పించారు. హెచ్ఎం శ్రీదేవి, సీఆర్‌పీ బొడ్డేడ అచ్యుతకృష్ణ, వేగి శ్రీను పాల్గొన్నారు.



మొక్కలతో విద్యార్థులు, సంస్థ ప్రతినిధులు

కుక్కకాటుపై ప్రజలు అప్రమత్తం

అనకాపల్లి పట్టణం, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: కుక్కకాటు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎంఎస్‌వీకే బాలాజీ అన్నారు. ప్రపంచ రేబిస్ నివారణ దినంలో భాగంగా పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్క కరిస్తే వెంటనే ఆ భాగాన్ని సబ్బుతో కడిగి దగ్గరలోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు. డిప్యూటీ డీఎండీహెచ్ఓ డాక్టర్ జ్యోతి, డీఎస్ఓ డాక్టర్ వినోద్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. సర్వసిద్ధి పీహెచ్‌సీలో వైద్యాధికారిణి శక్తిప్రియ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది నాగేశ్వరరావు, సూర్యకుమారి, రత్నసఖి, ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ బాలాజీ

దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో పూజలు

అనకాపల్లి గ్రామీణం, కొత్తూరు, మునగపాక, న్యూస్‌టుడే: దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు గ్రామాల్లో పందిరి రాట ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్తతలారివానిపాలెంలో శనివారం మహిళలు రాట వేసి పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. వాడ్రాపల్లి పెదరామస్వామి ఆలయం ప్రాంగణంలో రాట వేశారు. కొప్పాకలో గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా బాలగణపతి సేవా సంఘం ఆధ్వర్యంలో పాతకాలనీ వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. కొత్తూరు నరసింగరావుపేటలో సీతారామా మహిళా సేవా సంఘం వార్షికోత్సవాన్ని సంఘం వ్యవస్థాపకులు చూచుకొండ రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. వెంకుపాలెంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు వినాయక ఉత్సవాల్లో భాగంగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మునగపాక దొగ్గలికూరపేట, ఎస్సీకాలనీలో అన్నసమారాధన నిర్వహించారు.

అనకాపలి పట్టణం, కొత్తూరు, న్యూస్‌టుడే: అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి ఐకానిక్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35 అడుగుల మట్టిగణపతి విగ్రహ ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన లడ్డూ వేలం పాటలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. రూ. 71 వేలకు గవరపాలేనికి చెందిన పాలిమేర సతీష్ లడ్డూని దక్కించుకున్నారు. కొత్తూరు శారదానగర్‌లోని వినాయక ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని శనివారం రాత్రి శారదానదిలో నిమజ్జనం చేశారు. ముందుగా సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులు నది వద్దకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.



శంకరంలో వివిధ ఆకృతుల్లో దీపాలు మహిళలు

ఆరోగ్య నియమాలతో క్యాన్సర్‌కు దూరం

కశింకోట, న్యూస్‌టుడే: సరైన ఆరోగ్య నియమాలతో క్యాన్సర్‌కు దూరంగా ఉండవచ్చని హోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రి వైద్యురాలు నమిత, హరిప్రియ సూచించారు. కశింకోట సచివాలయం-3 పరిధిలోని పెద్దగుమ్మం వీధి ఆరోగ్యకేంద్రంలో శనివారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని పరీక్షించారు. కశింకోట వైద్యాధికారిణి యశోద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో వైద్యులు, సిబ్బంది

డిపాజిట్ల సేకరణలో తిమ్మరాజుపేట సొసైటీ ప్రథమం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: డిపాజిట్లు సేకరణలో ఉత్తరాంధ్రలో తిమ్మరాజుపేట సొసైటీ మొదటిస్థానంలో నిలిచిందని పర్సన్ ఇన్‌ఛార్జి కాండ్రేగులు అప్పారావు తెలిపారు. అధ్యక్షతన శనివారం జరిగింది. ముందుగా మరణించిన సంఘం సభ్యులకు నివాళి అర్పించారు. అనంతరం సీఈఓ ఐతంశెట్టి సూరి మహేశ్వరరావు మాట్లాడుతూ సభ్యులకు 15 శాతం డివిడెంట్ అందిస్తున్నట్లు ప్రకటించారు. వివిధ బ్యాంకుల్లో రూ.11.89 కోట్ల పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఉత్తమ సభ్యులను సన్మానించి బహుమతులు అందించారు. సొసైటీ అధికారి నీలకంఠేశ్వరరావు, సహాయ సీఈఓ రాపేటి విశ్వేశ్వరరావు, నాయకులు కర్రి అప్పారావు, శరగడం శివ బాపునాయుడు, భద్రరాజులు, తౌడుబాబు, ఆడారి అర్జున తదితరులు పాల్గొన్నారు.



రైతును సన్మానిస్తున్న ప్రతినిధులు

నిర్వాసితులకు న్యాయం చేయండి

నక్కపల్లి, న్యూస్‌టుడే: భూసేకరణలో నిర్వాసితులకు న్యాయం చేయాలని పలువురు రైతులు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలోతహసీల్దార్ అంబేడ్కర్‌కు శనివారం వినతిపత్రం ఇచ్చారు. భూములు స్వాధీనం చేసుకునే గడువునే పరిగణనలోకి తీసుకుని ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఏపీఐఐసీ అధికారులు మాత్రం 2010 సంవత్సరం మాత్రమే పరిగణలోకి తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇలా చేయడం నిర్వాసితులకు అన్యాయం చేయడమని రైతులు పేర్కొన్నారు. తళ్ల భార్గవ్, గోవింద్, బాబ్జీ, అప్పలరాజు, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

జాతీయ రహదారిలో పోలీసుల తనిఖీ

ఎలమంచిలి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ఎలమంచిలి సర్కిల్ పోలీసులు శ్రీకారం చుట్టారు. సీఐ ధనుంజయరావు ఆధ్వర్యంలో శనివారం రాత్రి జాతీయ రహదారిపై అమిత వేగంతో వాహనాలు నడిపే వారిని నిలిపి వారికి అవగాహన కల్పించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేశారు. నిద్రమత్తులో వాహనాలు నడపొద్దని డ్రైవర్లకు సూచించారు.



కొక్కిరాపల్లి కూడలిలో వాహన చోదకులను తనిఖీ చేస్తున్న సీఐ ధనుంజయరావు, ఎస్సైలు

అలసత్వం వహిస్తే ఆందోళన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వర్షం వస్తే ప్రమాదకరమైన రసాయనాలను విడుదల చేయడం వల్ల పూడిమడక తీరంలో అధిక సంఖ్యలో చేపల చనిపోయాయని మత్స్యకార నాయకులు చేపల తాతయ్య ఏపీఐఐసీ జెడ్ఎం హరిప్రసాదరావుకు శనివారం ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ నిర్వహించాలని కోరారు. పరిశ్రమలు నిబంధనల ప్రకారం ఉత్పత్తులు కొనసాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలసత్వం వహిస్తే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

అల్లుకున్న నిర్లక్ష్యం

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: కోనెంపాలెంలో ఉన్న హెటీ విద్యుత్తు స్తంభాలకు తీగలు అల్లుకున్నా వీటిని తొలగించడానికి అధికారులు ముందుకురాలేదు. ఇక్కడి పొలాలకు వెళ్లేందుకు గ్రామస్థులు భయపడుతున్నారు. ప్రమాదాలు తావివ్వకుండా స్తంభాలకు అల్లుకున్న తీగలు తొలగించాలని కోరుతున్నారు.



క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



అచ్యుతాపురం కేజీబీవీ విద్యార్థులు

అచ్యుతాపురం, మునగపాక, ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడా పోటీల్లో అచ్యుతాపురం కస్తూర్బా విద్యార్థినులు ప్రతిభ చూపించారు. నియోజకవర్గ స్థాయి పోటీల్లో అండర్-14 విభాగాన చదరంగంలో కె.హరిణి మొదటిస్థానం, పి.నవ్య రెండో స్థానం సాధించారు. అండర్-17 విభాగంలో డి.హారిక, స్వాతి విజేతలుగా నిలిచారు. యోగాలో వెంకట్, వసంతమణి, నవ్య, దేవిశ్రీ జిల్లా పోటీలకు ఎంపికయ్యారని పీఈటీ దేవరపు బేబీరాణి తెలిపారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవి, ఉపాధ్యాయినులు అభినందించారు. మండలస్థాయి క్రీడాపోటీల్లో మునగపాక ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వాలీబాల్, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చదరంగం పోటీల్లో ప్రతిభ కనబరిచారు. వారిని హెచ్‌ఎం ఎం.శ్రీనివాసరావు, పీఈటీ సన్యాసిరావు, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా స్థాయి పోటీలకు గుడివాడ, సైతారుపేట విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామోపాధ్యాయులు కుందూరు రాజు, షేక్ మస్తాన్ తెలిపారు. ఈ విద్యార్థులను హెచ్‌ఎం నాగన్నదొర, ఉపాధ్యాయులు అభినందించారు.



గుడివాడ, సైతారుపేట విద్యార్థులు



మునగపాలో విద్యార్థులతో ఉపాధ్యాయులు

EENADU Classifieds

AGRI BUSINESS

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, మహగని, టేకు, కొబ్బరి, జామ, సీతాఫలం లభించును. 2 సం|| సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 81850 37777.

AUTO

VEHICLES FOR SALE

Car for sale. XUV 500 Silver Colour 2014 Good Condition, New Tyres. Final Price: 4L. Contact: 9951166745, 8905890542.

Creta 2016 Model Excellent Single Hand Maintenance Vehicle Fancy Number. Contact: 7013989329.

Audi Car for Sale
2017 Model, Fancy Number 9, "Audi Q3 Diesel / Red Pearl Colour / Through Bank e-Auction
Price : Rs.13,50,000/-
83309 52080
77028 77188

2000 కి.మీ. నడిచినా నవంబర్ 2022 మోడల్ రాయల్ ఎన్‌ఫీల్డ్ మెటియోర్‌స్టెల్లార్ రెడ్ కలర్ బైక్ అమ్మకానికి అందుబాటులోఉంది. Ph: 7075999836.

AUTO FINANCE

2012 ఆ పైన JCBలు, టిప్పర్లు, లారీలు, కార్లకు ఫైనాన్స్ చేయబడును. తక్కువ వడ్డీ రేటు, ఎక్కువ ఫైనాన్స్ ఇవ్వబడును. సెల్: 7661913805.

DRIVING SCHOOLS

Leo Lady Driving School. How to Learn 2 & 4 Wheelers in easy tips. Professional Lady Instructor at ur Convenience time & Place (Pickup & Drop). ✆ 9866372668.

BUSINESS SERVICES

JOIN OUR TEAM AS A CHANNEL PARTNER!
Retired Bank Employees, Insurance Professionals, and House Wife's Welcome !
NORTHSTAR HOMES & SPACES PVT.LTD,
A renowned name in the construction industry, invites enthusiastic and dedicated individuals to join.
CONTACT US:
99630 73355

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్ / ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

బ్యాంక్ ప్రయివేట్ వ్యక్తుల వద్ద తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని విడిపించి అదే రోజు రేటుకి కొనబడును. సంప్రదించండి: 9885154856.

BUSINESS OFFER

Options Trading Business Opportunity. Work & Earn from Home. Online/ Offline Classes at UR Flexible Time Ct: 8885683745.

Business Lease (No Rent No Interest) 3 Years Rs. 22 Lakhs For Water Plant & ICE Cubes Making Unit In Vizag. Ph: 7013347610, 9010144692

Good Running Guest House Business is for Sale or Need Sleeping Partner. Contact: 9966014545.

రెస్టారెంట్ అమ్మకం. పెందుర్తి (వయా అరకు రోడ్)లో మంచి రన్నింగ్ బిజినెస్‌లో ఉన్న మరియు అన్ని రకముల ఎక్విప్‌మెంట్ అమ్మకం. ✆ 7799234582, 9381863550.

మంచి రన్నింగ్ కండిషన్ ఉన్న ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొత్త ప్రాజెక్ట్ కోసం మినిమం 20 లక్షలు పెట్టుబడిపెట్టే ఇన్వెస్టర్లు కావలెను. Ph.: 9705326666.

మహిళలు, నిరుద్యోగులు, చిన్న పెట్టుబడితో హోమ్ బేస్డ్ ప్రోడక్ట్స్ బిజినెస్ ద్వారా ప్రతినెల ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. ✆ 7013544075, 7842877904.

ప్రముఖ విద్యా సంస్థ 2012 సం|| నుండి నెం.1 రిజల్ట్స్‌తో కొనసాగుతున్న మెడికల్ అకాడమీకి కొత్తగా ప్రారంభిస్తున్న బ్రాంచి కొరకు ఇన్వెస్టర్లు కావలెను. కూకట్‌పల్లి. ✆ 7207792295.

FOR SALE

Good Running Bakery And Italian Restaurant with Equipment & Staff is for Sale. Kottapalem & Sujathanagar. ✆ 7989611499.

BUILDING CONSTRUCTION

uPVC
Windows & Doors
SERVICE
Contact:
7901234345

Aadhyadhvika Infra అతి తక్కువ Sq.Ft. (1599/-) రేట్లతో, క్వాలిటీ మెటీరియల్‌తో, పక్కా వాస్తు, బ్యాంకు లోన్, ప్లాన్ అప్రూవల్‌తో మీకు నచ్చిన విధంగా ఇల్లు నిర్మించి ఇవ్వబడును. విశాఖనగర పరిధిలో 200 చ||గ|| ఆపైన సైట్‌లు డెవలప్‌మెంట్‌కు కావలెను. Ph.: 9494253377.

Sahithya Constructions (R) ISO సర్టిఫైడ్ కంపెనీ అన్నివిధముల కన్‌స్ట్రక్షన్స్ 5 సం||లు మెయింటెనెన్స్‌తో SFt. 1800/- నుండి 2500/- వరకు చేయబడును. ✆ 6301529476.

BNR బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ అతి తక్కువ రేటులో నాణ్యమైన మెటీరియల్‌తో మెటీరియల్ కాంట్రాక్టులు చేయబడును. సంప్రదించండి: 9603627999.

ARCHITECT & ENGINEERS

Civil Engineering Consultants for Building Plans, Apartments, Layouts, Industries and Total Station Surveys. Krishi Engineers Sarma: 9848139088.

WATER PROOFING

27 సం|| Exp. తో బాత్‌రూమ్ టైల్స్ తీయకుండా, తీసి, శ్లాబ్‌లీకేజ్, వాల్‌క్రాక్స్, ప్రెజర్ గ్రౌంటింగ్ అన్ని లీకేజీలు, చెదలు, బొద్దింకలు పెస్ట్‌కంట్రోల్ గ్యారంటీతో. ✆ 9676276693.

విశాఖ గ్రామీణ ప్రాంతానికి చెందిన 50ఏళ్ల వ్యక్తి ఆకస్మికంగా గుండె నొప్పితో కుప్పకూలిపోయాడు. స్థానిక వైద్యులు సెమీ ప్రాజెక్టులో భాగంగా రూపొందించిన యాప్ ద్వారా కేజీహెచ్ కార్డియాలజీ విభాగ వైద్యుల సహాయం తీసుకుని బాధితునికి సకాలంలో వైద్యం అందించి ప్రాణం నిలిపారు.

హృద్రోగ బాధితులకు మెరుగైన చికిత్స అందిస్తూ కేజీహెచ్ కార్డియాలజీ విభాగం బాసటగా నిలుస్తోంది. కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఇక్కడ వసతులు ఉండడంతో చికిత్స కోసం వచ్చే బాధితులు ఏటికేడు పెరుగుతున్నారు. నేడు ప్రపంచ హృదయ దినోత్సవం. ఈ సందర్భంగా కేజీహెచ్ కార్డియాలజీ విభాగంలో బాధితులకు అందుతున్న వైద్య సేవలపై విభాగాధిపతి ఆదిలక్ష్మి వివరించారు.


13 పడకలతో ఐసీసీయూ వార్డు

కార్డియాలజీ విభాగంలో డాక్టర్ బి.ఆదిలక్ష్మి, డాక్టర్ ఎం.శ్రీనివాసమూర్తితో పాటు సహ ప్రొఫెసరు, ఇద్దరు సహాయ ప్రొఫెసర్లు, 8 మంది పీజీలు సేవలందిస్తున్నారు. 13 పడకలతో కూడిన ఐసీసీయూ (ఇంటెన్సివ్ కరోనరీ కేర్ యూనిట్), 15 పడకలతో ఇంటర్మీడియా వార్డు, మరో 35 పడకలతో కూడిన సాధారణ వార్డు ఉంది. వెంటిలేటరు పడకలు అందుబాటులో ఉన్నాయి.

➤ ఐసీసీయూ విభాగంలో 24 గంటలూ ఓపీ సేవలు అందుతాయి. హృద్రోగ సమస్యలతో బాధపడేవారు ఇక్కడికి నేరుగా వస్తే చికిత్స అందిస్తారు. వారానికి మూడు రోజులు ఈ ఓపీ విభాగాలు పనిచేస్తాయి.

వైద్య పరికరాలు, చికిత్సలు: 2డి ఎకో మిషను, క్యాథ్‌ల్యాబ్, యాంజియోగ్రామ్, ఈసీజీలు, డిఫిబ్రిలేటర్లు, స్టంట్లు, వెంటిలేటర్లు, టీఎంటీ, పేస్ మేకర్లు

మంగళ, గురువారాల్లో స్క్రీనింగ్ శిబిరాలు..: పిల్లల్లో గుండె జబ్బుల నిర్ధారణకు ప్రతి మంగళ, గురువారాల్లో కేజీహెచ్ కార్డియాలజీ విభాగం స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహిస్తోంది. 60 నుంచి 80 మంది శిశువులకు పరీక్షలు చేస్తారు. గుండె జబ్బులున్నట్లు తేలితే పిల్లల వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం పిల్లల్లో 10 నుంచి 20 శాతం వరకు గుండె జబ్బులు పెరిగాయని వైద్యులు చెబుతున్నారు. వడబోత కార్యక్రమాలు చేపట్టడం, తదితర కారణాల వల్ల కేసులు పెరిగినట్లు కనిపిస్తోందని వివరిస్తున్నారు. సకాలంలో గుర్తించి వైద్యం అందిస్తే పిల్లలు సైతం సాధారణ జీవితం గడపవచ్చునని కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆదిలక్ష్మి చెబుతున్నారు.





కేజీహెచ్ ఐసీసీయూలో చికిత్స పొందుతున్న హృద్రోగులు



ఈ జాగ్రత్తలు తీసుకోవాలి..



నడక గుండెకు చాలా మంచిది. 40 ఏళ్లు దాటిన వారు నడకతోపాటు శారీరక వ్యాయామం చేయడం, తాజా ఆహారం తీసుకోవడం, రక్తపోటు, మధుమేహాలను అదుపులో ఉంచుకోవడం, ఒత్తిడి తగ్గించుకోవడం చేయాలి. గుండె వ్యాధులు ఉంటే క్రమం తప్పకుండా ఔషధాలు తీసుకోవాలి. గుండె జబ్బుల నిర్ధారణ, చికిత్సలకు సంబంధించి కేజీహెచ్‌లో అన్ని రకాల వసతులు అందుబాటులో ఉన్నాయి. 24గంటలూ ఇక్కడ సేవలందిస్తున్నాం. పేస్‌మేకర్, యాంజియో క్లినిక్కులు నడుపుతున్నాం. నెలకు 30 నుంచి 40 మందికి స్టంట్లు వేస్తున్నాం. 3 నుంచి 5 మందికి పేస్‌మేకర్లు అమర్చుతున్నాం.

– డాక్టర్ బి.ఆదిలక్ష్మి, కార్డియాలజీ విభాగాధిపతి, కేజీహెచ్

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు కమ్మ అవివాహిత యువతకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' కమ్మ అవివాహిత యువత కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెం అబీద్‌నగర్‌లోని రత్నమాల రెసిడెన్సీలోని 'ఈనాడు' కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమం జరుగుతుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న యువతతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (ఆదివారం, సెప్టెంబరు 29న)** ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు **9154918858, 8008001686** ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు.

● ఫోన్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సాప్ నెంబర్లకు పంపాలి.

–న్యూస్‌టుడే, ఎంవీపీకాలనీ

యువతలోనూ గుండెజబ్బులు పెరిగాయి



వాక్‌థాన్ ప్రారంభిస్తున్న వైద్యులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : గుండె జబ్బులపై అవగాహన కల్పిస్తూ బీచ్‌రోడ్డులో శనివారం ఉదయం అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో వాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్డియాలజిస్టు డాక్టర్ బారువా మాట్లాడుతూ.. ఇటీవల యువతలోనూ గుండెపోట్లు పెరిగాయన్నారు. కరోనా తరువాత ఈ ప్రమాదం పెరిగిందన్నారు. వాక్‌థాన్ బీచ్‌రోడ్డులోని వై.ఎం.సి.ఎ. వరకు సాగింది. కార్యక్రమంలో డాక్టర్ పాణిగ్రాహి, డాక్టర్ శశాంక్, డాక్టర్ చక్రధర్, డాక్టర్ రామచంద్ర, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



బీచ్‌రోడ్డులో కొనసాగుతున్న వాక్‌థాన్

చిట్‌ఫండ్స్ మోసాలకు అడ్డుకట్ట వేయాలి

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : నగర పరిధిలో అనధికారికంగా చీటీలు వేయటం, డిపాజిట్లు సేకరించటం వంటివి చేస్తున్నారని.. దీనికి సంబంధించిన బడ్స్ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. శనివారం పోలీసు సమావేశమందిరంలో నెలవారీ నేర సమీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత సాంకేతికతను ఉపయోగించుకుని సమర్థంగా పోలీసింగ్ చేపట్టాలన్నారు. ఎన్‌డీపీఎస్ చట్టం కింద నేరం పునరావృతం చేస్తే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. జె.సి.పి. ఫకీరప్ప, డి.సి.పి-1 అజితా వేజెండ్ల, డి.సి.పి.-2 తుహీన్‌సిన్హా, డి.సి.పి.(క్రైమ్) లతామాధురి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




సమీక్షలో పాల్గొన్న సీపీ శంఖబ్రత బాగ్చీ, ఇతర పోలీసు అధికారులు

ఆకాశమే హద్దుగా పర్యాటకుల కోలాహలం

రామోజీ ఫిల్మ్‌సిటీలో సందడే సందడి

రామోజీ ఫిల్మ్‌సిటీ, న్యూస్‌టుడే: పండగల వేళ పర్యాటకుల రాకతో రామోజీ ఫిల్మ్‌సిటీ సందడిగా మారింది. దసరా, దీపావళి పండగలను పురస్కరించుకుని ఈ నెల 26న ప్రారంభమైన వేడుకల్లో నిత్యం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఫిల్మ్‌సిటీ సందర్శనకు వచ్చి మ్యూజికల్ గ్లో గార్డెన్ అందాలను వీక్షిస్తూ ముగ్ధులవుతున్నారు. ఫిల్మీ స్ట్రీట్ విశేషాలు ఆబాలగోపాలాన్ని ఆకట్టుకుంటున్నాయి. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వేడుకల్లో పాలుపంచుకుంటూ చిన్నా, పెద్ద ఉల్లాసంగా గడుపుతున్నారు.



RAMOJI FILM CITY



సరదాసరదా కార్యక్రమాలు, వినోదం పంచే ఏర్పాట్లు ప్రతి ఒక్కరినీ ఆనందతీరాలకు చేర్చుతున్నాయి. లైవ్ షోలు మధురానుభూతిని పంచుతున్నాయి. సాయంత్రం వేళల్లో సంతోషాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి వచ్చి ఆనందిస్తున్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీని సరికొత్త విద్యుద్దీప కాంతుల్లో కళ్లారా వీక్షించి మధుర జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. స్టూడియో టూర్‌తో ఫిల్మ్‌సిటీని చుట్టేస్తూ సినీజగత్తులో విహారాన్ని ఆస్వాదిస్తున్నారు. రాజసం ఉట్టిపడేలా సాగే కార్నివాల్ పరేడ్, సంభ్రమాశ్చర్యాలను కళ్లముందుకు తెచ్చే మోషన్ క్యాప్చర్, వర్చువల్ షూట్ ఇలా.. అనుక్షణం ఆనంద వీక్షణాలతో పండగల వేళ చిన్నాపెద్దా ఆనందిస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ రామోజీ ఫిల్మ్‌సిటీ సంబరాల్లో పాలుపంచుకోవచ్చు పదండి.



రవాణా సౌకర్యం.. రామోజీ ఫిల్మ్‌సిటీలో పండగ సంబరాలకు విచ్చేసే పర్యాటకులకు హైదరాబాద్ నగరంలోని వివిధ ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి పికప్, డ్రాపింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా వేడుకలను ఆస్వాదించేందుకు వచ్చే వారికి ఇది ఎంతగానో దోహదపడుతుంది.

మరిన్ని వివరాలకు..
www.ramojifilmcity.com ఫోన్ నంబర్ 76598 76598ను సంప్రదించవచ్చు.

చెవికి లేదా విశ్రాంతి..

పెరిగిపోతున్న వినికిడి సమస్యలు

నేడు చెవుడు నివారణ దినోత్సవం

న్యూస్‌టుడే, పెదవాల్తేరు




మనిషికి పంచేంద్రియాల్లో చెవులు ఎంతో ముఖ్యమైనవి. వినికిడి శక్తి లేకపోతే దైనందిన జీవితంలో చాలా ఇబ్బంది. కొంతమందికి అది పుట్టుకతో ఉండదు. దాన్ని అధిగమించడానికి కొన్ని ఆధునిక వైద్య పద్ధతులు వచ్చాయి.

అయితే మన చర్యల వల్ల బాగున్న వినికిడి శక్తిని కూడా మనం చేజేతులా కోల్పోతున్నాం. గతంతో పోలిస్తే చెవి, ముక్కు, గొంతు ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య పెరగడమే దీనికి ఉదాహరణ.

ఇవి సాధారణం..: కొన్ని వినికిడి సమస్యలు జన్యుపరంగా వస్తాయి. పుట్టుకతోనే వినికిడి శక్తి ఉండదు. దీర్ఘకాలికంగా మందులు వేసుకోవడం ద్వారా కూడా కొంతమందికి చెవి సమస్యలు రావచ్చు.

» విషజ్వరాలు, క్షయ వ్యాధికి ఎక్కువగా మందులు వేసుకోవడం వల్ల కూడా కొన్నిచోట్ల చెవి సమస్యలు వస్తుంటాయి. ఇవి సాధారణం.



శబ్దాలు.. వాటి తీవ్రత డెసిబుల్స్(డి.బి.)లో..

శబ్దాలు	తీవ్రత
డీజే సౌండ్స్	100–110 డి.బి.
బాణసంచా	140 డి.బి.
హారన్స్	120 డి.బి.
విమానాలు, హెలికాప్టర్లు	100 డి.బి.
ఫ్యాక్టరీ సైరన్లు	120 డి.బి.
హెయిర్‌డ్రైయర్	90 డి.బి.
వాహనాలు	90 డి.బి.
సంభాషణలు	20 డి.బి.

కొన్ని చేజేతులా..


» స్మార్ట్ ఫోన్ల వినియోగం విస్తృతంగా ఉంది. ఇయర్‌ఫోన్లు పెట్టుకొని మాట్లాడటం.. పాటలు వింటాం సర్వసాధారణమైపోయింది. 20 డెసిబుల్స్ (డి.బి.) శబ్దం వరకు అయితే ఇబ్బంది లేదు. 30 దాటితే కాస్త ఇబ్బందే. 80కు చేరితే చెవికి ప్రమాదకరం. శాశ్వత వినికిడి సమస్యలు రావచ్చు.


» డీజే సంస్కృతి విస్తృతంగా పెరిగిపోయింది. అది మన చెవి వినగలిగే సామర్థ్యానికి మించి ఉంటుంది. 50 నుంచి 60 డెసిబుల్స్ శబ్దం వరకు మనకు ఇబ్బంది ఉండదు. కానీ డీజేల నుంచి 100 నుంచి 110 డి.బి. వరకు శబ్దం వస్తుంది. కొన్ని గంటల పాటు వరుసగా వింటే చెవిలో కర్ణభేరి దెబ్బతినే ప్రమాదం ఉంది.

» హారన్‌లు, విమానాలు, వాహనాలు, యంత్రాల ద్వారా వచ్చే కాలుష్యం వల్ల కూడా వినికిడి సమస్యలు వస్తాయి. అయితే ఆయా శబ్దాలు గంటల తరబడి వింటే ప్రమాదం. కొంతసేపు వింటే ఇబ్బంది లేదు.

పెరుగుతున్న కేసులు..


ఒక్క ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రినే తీసుకుంటే ఏటేటా వినికిడి సమస్యలతో వచ్చేవారి సంఖ్య పెరుగుతోంది. మరి నగరంలోని మిగతా ఆసుపత్రులను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చు. ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రిలో ఏటేటా పెరుగుతున్న కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.





వినికిడి మనహక్కు..: ఇంట్లో, బయట శబ్ద కాలుష్యం బాగా పెరుగుతోంది. దీనివల్ల క్రమంగా వినికిడి శక్తి తగ్గిపోతుంది. చెవిలో ఉండే ఎయిర్ సెల్స్ దెబ్బతింటాయి. ప్రభుత్వాలు కొన్ని రకాల ధ్వనుల నియంత్రణకు చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఇయర్‌ఫోన్స్ ఎక్కువగా వాడి చేజేతులా సమస్యలు కొనితెచ్చుకోవద్దు.

– డాక్టర్ రామచంద్రరావు, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రి



బాధితులు పెరిగిపోతున్నారు..: చెవి సమస్యలతో రోజూ వచ్చేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. రోజుకు సుమారు 500కుపైగా ఓపీ నమోదవుతోంది. చెవికి విశ్రాంతి లేకుండా చేసుకోవడం వల్ల మనమే సొంతంగా సమస్యలను కొనితెచ్చుకుంటున్నాం. యువతలోనూ ఈ తరహా పోకడలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది.

డాక్టర్ హరికృష్ణ, ప్రభుత్వ ఇ.ఎన్.టి. ఆసుపత్రి సూపరింటెండెంట్

ఉక్కు కార్మికుల ఆందోళన

● విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్
● రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సమస్య పరిష్కారం



ప్రధాన గేటు వద్ద నిలిచిపోయిన ఉక్కు కార్మికులు

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారం నుంచి 30 శాతం ఒప్పంద కార్మికుల్ని తొలగించాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు సుమారు 4 వేల మందికి ఆన్‌లైన్ పాస్‌లు రద్దు చేయాలని శుక్రవారం రాత్రి ఉక్కుశాఖ కార్యదర్శి నుంచి విశాఖ ఉక్కు యజమాన్యానికి సందేశం అందింది. దీంతో శనివారం ఉదయం ఉక్కు ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు పరిశ్రమ ప్రధాన ద్వారం, బీసీగేటు వద్ద ఆందోళనకు దిగారు. ప్రధాన పరిపాలన భవనం కూడలిలో నిర్వహించిన ధర్నాలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. ఉక్కు యాజమాన్యం ఏకపక్షంగా కార్మికుల్ని తొలగించడం సరైంది కాదని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని నినదించారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చొరవతో..: ఈ అంశంపై రాష్ట్ర తెదేపా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీభరత్ స్పందించి.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామితో మాట్లాడారు. వెంటనే ఒప్పంద కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఉక్కుశాఖ సంయుక్త కార్యదర్శి ద్వారా ఉక్కు యాజమాన్యానికి ఆదేశాలు రావడంతో కార్మికులు విధులకు హాజరయ్యారని కార్మిక నాయకులు పేర్కొన్నారు.

● ధర్నాలో కార్మిక నాయకులు డి.ఆదినారాయణ, కె.ఎస్.ఎన్.రావు, జె. అయోధ్యరామ్, యు.రామస్వామి, ఎన్. రామచంద్రరావు, వి.శ్రీనివాసరావు, వి. రామ్మోహన్‌కుమార్, ఎన్.సింహాద్రి, పి.వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

వరద బాధితులకు రూ.25 లక్షల సాయం

పీఎంపాలెం, న్యూస్‌టుడే: విజయవాడ వరద బాధితులకు సహాయం చేసేందుకు వైజాగ్ ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్ ప్రతినిధులు ముందుకొచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.25 లక్షల విరాళం ప్రకటించారు. సంబంధిత నగదు చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు శనివారం ఆయన నివాసంలో కలిసి అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ విరాళాలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని గంటా అన్నారు. కార్యక్రమంలో తెదేపా భీమిలి ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబు, ఫిల్మ్‌నగర్ సొసైటీ ప్రతినిధులు కాలయ వెంకటరెడ్డి, ఎం.ఎస్.ఎన్.రాజు, భాస్కర్‌నాయుడు, కె.శివబాలాజీప్రసాద్, ఎ.ఎల్.ఎన్.రాజు, బి.సురేందర్‌రెడ్డి, ఆర్.వి.చంద్రమౌళి ప్రసాద్, బి.ఎన్.బి.మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో వైజాగ్ ఫిల్మ్‌నగర్ సొసైటీ ప్రతినిధులు

వైభవంగా సింహాద్రినాథుడి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువైన అప్పన్న స్వామికి శనివారం నిత్య కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

బెల్లం వినాయకుడి లడ్డూ వేలం

రూ.14.30 లక్షలకు దక్కించుకున్న నిర్వాహకులు



లడ్డూని తీసుకెళ్తున్న పాటదారులు

సింధియా, న్యూస్‌టుడే : వినాయక చవితి సందర్భంగా గాజువాక డిపో వద్ద లంబోదర ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బెల్లం వినాయకుడి నిమజ్జనోత్సవాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. స్వామికి నైవేద్యంగా సమర్పించిన లడ్డూను వేలం వేయగా ట్రస్టు నిర్వాహకుడు మొల్లి శ్రీనివాస్ రూ.14,30,300లకు దక్కించుకున్నారు. విగ్రహం ఏర్పాటుకు ఉపయోగించిన బెల్లాన్ని ప్రసాదంగా భక్తులకు పంపిణీ చేయాలని నిర్వాహకులు భావించారు. అయితే మూడు వారాల పాటు ఆరుబయట నిల్వ ఉండడంతో.. నాణ్యత తగ్గే అవకాశం ఉంటుందన్న పోలీసుల సూచనలతో బెల్లాన్ని గోనె సంచుల్లోకి సేకరించి నిమజ్జనం చేయడానికి తరలించారు. గాజువాక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సరదాగా వచ్చి.. ప్రమాదం అంచులకు వెళ్లి..



నీట మునిగిన వారిని రక్షించి తీసుకున్న వస్తున్న లైఫ్‌గార్డులు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఐదుగురు స్నేహితులు శనివారం సాయంత్రం సరదాగా ఆర్.కె.బీచ్‌కు వచ్చారు. వీరందరూ సుమారు 4.30 గంటల సమయంలో సముద్ర స్నానం చేయడానికి దిగారు. పెద్ద కెరటం ధాటికి వారిలో ఇద్దరు సముద్రం లోతుల్లోకి వెళ్లిపోయారు. మిగిలిన వారు కేకలు వేయడంతో అక్కడున్న లైఫ్‌గార్డులు సకాలంలో స్పందించిన నీటమునిగిపోతున్న పార్వతీపురానికి చెందిన సొమ్మూరి రంగారావు (21), చిత్తూరు జిల్లాకు చెందిన కొంపల్లి చైతన్య(21)లను రక్షించారు. లైఫ్‌గార్డులు ధనరాజు, నవీన్‌లు కౌన్సెలింగ్ చేసి వారిని పంపించారు.

పేదింటి కుర్రోడికి పెద్ద కొలువు

కంచరపాలెం ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాల కెమికల్ బ్రాంచ్ విద్యార్థి గొలజాన చైతన్యకుమార్ ఇటీవల స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన పరీక్షల్లో ఎంపికయ్యాడు. ఏడాదికి రూ.10.40లక్షల ప్యాకేజీతో మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచాడు.

కంచరపాలెం, న్యూస్‌టుడే



కెమికల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థికి రూ.10.40లక్షల ప్యాకేజీ

చైతన్యకుమార్‌ది పేద కుటుంబం. తల్లిదండ్రులు రవికుమార్, లక్ష్మి ఆనందపురం మండలం శొంఠ్యాం దరి గుమ్మడివానిపాలెంలో ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తుంటారు. చైతన్యకుమార్‌కు చదువుపట్ల ఆసక్తి ఉండడంతో ఉన్నకొద్దిపాటి సంపాదనతో తల్లిదండ్రులు అతడిని చదివించేందుకు శ్రమించారు. పదో తరగతిలో 90శాతం మార్కులు తెచ్చుకోగా డిప్లొమోలో 81శాతం మార్కులతో ఉత్తీర్ణుడయ్యాడు. అతని బాబాయ్ రాంబాబు కాకినాడలో కేజీ బేసిన్‌లో సీనియర్ కెమికల్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. బాబాయ్ ప్రోత్సాహం, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, విభాగాధిపతి డాక్టర్ బి.వి.లక్ష్మణరావు, సీనియర్ లెక్చరర్ విజయలక్ష్మి, లెక్చరర్లు ప్రదీప్, గీతికలు మద్దతుతో తాను మంచి ఉద్యోగానికి ఎంపికైనట్లు ఈ సందర్భంగా చైతన్యకుమార్ తెలిపాడు. ఒక్క చదువే గురించే కాకుండా భవిష్యత్‌లో ఏమి చేయాలి, ఎలా ఉండాలి, ఏమి సాధించాలనేది ఉపాధ్యాయులంతా తరచూ చెప్పేవారని అన్నాడు. వారు చూపిన మార్గమే తాను ఈ స్థితికి చేరుకోవడానికి ప్రధాన కారమన్నాడు.



చైతన్యకుమార్‌కి నియామక పత్రం అందజేస్తున్న కెమికల్‌బ్రాంచ్ హెడ్ డాక్టర్ లక్ష్మణరావు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తదితరులు

అధ్యాపకులు చెప్పింది చేయాలి

కళాశాలలో అధ్యాపకులు చెప్పింది చేస్తే చక్కటి ఉద్యోగం సాధించేందుకు అవకాశాలు అనేకం ఉన్నాయని, జూనియర్లు ఈ విషయాన్ని గమనించి ఆచరించాలని చైతన్యకుమార్ పేర్కొన్నాడు. డిప్లొమోతో మంచి ప్యాకేజీ ఉద్యోగం రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపాడు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల



శరన్నవరాత్రి మహోత్సవాలకు సన్నద్ధం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక దుర్గామల్లీశ్వరస్వామి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలకు దేవాదాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అక్టోబరు 3న కలశస్థాపనతో ఉత్సవాలు మొదలై 13న చండీయాగ సహిత పూర్ణాహుతితో ముగియనున్నాయి. రోజూ ఉదయం, సాయంత్రం సామూహిక లక్ష కుంకుమార్చన, అన్నప్రసాద వితరణ జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏడాది నర్సీపట్నం నుంచి విజయవాడకు 53 బస్సు సర్వీసులను నడపనున్నట్లు నర్సీపట్నం డిపో మేనేజరు ధీరజ్ చెప్పారు.

విద్యార్థులకు అభ్యసన సామగ్రి అందజేత

కె.కోటపాడు, న్యూస్‌టుడే: జాతీయ ఉపకార వేతన పరీక్షకు సన్నద్ధమవుతున్న కె.కోటపాడు ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చందు శనివారం అభ్యసన సామగ్రి అందజేశారు. ఉపాధ్యక్షుడు అర్జున, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం హిమబిందు, ఉపాధ్యాయులు మురళి, ఎర్రునాయుడు పాల్గొన్నారు.



మెటీరియల్ పంపిణీ ట్రస్టు ప్రతినిధులు

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకృష్ణ ఆడి1: సత్యం సుందరం, ఆడి2: దేవర, ఆడి4: దేవర, మత్తు వదలరా, రాజు: దేవర, సత్యం సుందరం, బంగార్రాజు: దేవర

చోడవరం: శ్రీసాయిలక్ష్మి: సత్యం సుందరం, సాయిలక్ష్మి: మత్తు వదలరా, పూర్ణా: దేవర

అవీ ఇవీ

పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై వినతి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు కమిషనర్ సురేంద్రకు శనివారం వినతిపత్రం అందజేశారు. పుష్‌కార్ట్స్, చీపుర్లు, తట్టలు, సబ్బులు, నూనెలు అందజేయాలని కోరారు. జనవరిలో ప్రభుత్వం ప్రకటించిన రూ.వెయ్యి అలవెన్సు చెల్లించాలన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుడు వాసుపల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

నేటితరం యువతకు జాషువా స్ఫూర్తి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసిన గుర్రం జాషువా నేటితరం యువతకు ఆదర్శమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజు పేర్కొన్నారు. జాషువా జయంతిని పురస్కరించుకుని తెలుగు విభాగం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. వైస్ ప్రిన్సిపల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: స్థానిక రెల్లి వీధిలో గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెల్లి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఎర్రంశెట్టి వరప్రసాద్, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, మణితల్లి, అప్పలరాజు, అప్పారావు, పార్వతి, శ్రీరామ్‌కుమార్, మరిడమ్మ, ప్రియాంక, హరినాథ్ పాల్గొన్నారు.

కె.కోటపాడు, న్యూస్‌టుడే: గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కె.కోటపాడులో జరిగిన కార్యక్రమంలో సీపీఎం నాయకులు రొంగలి ముత్యాలనాయుడు, ప్రసాద్, దేముడు, నాయుడుబాబు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

కె.కోటపాడు: స్థానిక అయ్యన్న విద్యా సంస్థల్లో భగత్‌సింగ్ విగ్రహానికి సంస్థల అధినేత ఖాసిం పూలమాల వేసి నివాళులర్పించారు. డైరెక్టర్ నూర్జహాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్‌సింగ్ చిత్రపటానికి ప్రిన్సిపల్ శాస్త్రి పూలమాల వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపల్ జయలక్ష్మి, రామ్‌కుమార్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోషకాహారంతో బిడ్డకు ఆరోగ్యం

రోలుగుంట, న్యూస్‌టుడే: గర్భం దాల్చిన నాటి నుంచే పోషకాహారం తీసుకోవడం ద్వారా కడుపులో బిడ్డ ఎదుగుదల బాగుంటుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హేమవతి సూచించారు. పోషకాహార వారోత్సవాల్లో భాగంగా రోలుగుంట సెక్టారు పరిధిలోని గర్భిణులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సర్పంచి వరలక్ష్మి, ఐసీడీఎస్ సిబ్బందితో ర్యాలీ చేశారు.

గిరిజనులకు దోమతెరల పంపిణీ

దేవరాపల్లి, న్యూస్‌టుడే: చింతలపూడి, వాలాబు, తామరబ్బ, గరిసింగి పంచాయతీల్లోని గ్రామాల్లో గిరిజనులకు శనివారం దోమతెరల పంపిణీ జరిగింది. సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జనారణ్యంలో కిష్కింధకాండ

ముచ్చెమటలు పట్టిస్తున్న వానర మూకలు

గ్రామాల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకుపోతున్నాయి. దుస్తులను పీలికలుగా చేస్తున్నాయి. బెదరగొట్టాలని చూస్తే మీదకొస్తున్నాయి. నర్సీపట్నం, నాతవరం, కోటవురట్ల మండలాల్లో వీటి సమస్య అధికంగా ఉంది.

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే



బెన్నవరంలో ఓ ఇంటిపై పదుల సంఖ్యలో కోతులు

నాతవరం మండలం మర్రిపాలెం, వెన్నలపాలెం గ్రామాల్లో కోతుల బెడద తీవ్రంగా ఉంది. ఏడాది క్రితం కొంతమంది స్థానికులు రూ.10 లక్షలు చందాలుగా వేసుకుని పశ్చిమ గోదావరి జిల్లా నుంచి కోతులను పట్టుకునే వారిని పిలిపించారు. ఒక్కో వానరాన్ని పట్టుకున్నందుకు రూ.250 చొప్పున చెల్లించారు. వాటిని పాడేరు సమీపంలోని మినుములూరు అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు. ఏడాది కాలంలో వాటి సంతతి పెరిగి నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు పక్కనున్న కోటవురట్ల మండలంలోని పలు గ్రామాల ప్రజలకు కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయి. కాయగూరల తోటల్లోకి రాకుండా కర్రలతో కాపలా కాస్తున్నట్లు అన్నవరం గ్రామానికి చెందిన రైతులు చెబుతున్నారు. కోతుల గుంపులుగా వస్తే ఇళ్లలోని కుక్కలను వాటిపైకి ఉసిగొల్పుతున్నారు నర్సీపట్నం మండలం సూర్యాపురం వాసులు. అప్పటికప్పుడు పారిపోయినా రెండు, మూడు రోజుల తర్వాత మళ్లీ వస్తున్నాయని వాపోతున్నారు.



కోతులు కొబ్బరి చెట్టు ఎక్కకుండా చుట్టిన ఇనుప కంచె

కూరగాయల సాగు విరమణ




ఆయా కాలాల్లో చింతచెట్ల బొట్టల్ని, మామిడి చెట్లెక్కి పిందెలను కోతులు రాలగొడుతున్నాయి. సపోటాలను తెంపి నేలకు విసిరేస్తున్నాయి. కొబ్బరి చెట్లెక్కి బొండాలను తెంచేస్తున్నాయి. వరి కంకులను నాశనం చేస్తున్నాయి. వీటి బాధపడలేక పలువురు రైతులు కాయగూరల పంటల సాగును విరమించుకున్నారు. నాతవరం సమీప గ్రామాల్లో జామ, సపోట, కొబ్బరి, మామిడి తోటల యజమానులు కొన్నేళ్లుగా కోతులతో ఇబ్బంది పడుతున్నారు. వీటి బెడదను వదిలించుకోవడానికి గోనెసంచుల్లో శనక్కాయలు వేసి చెట్లకు వేలాడదీసేవారు. అటవీ శాఖ నుంచి బోన్లు తెచ్చిపెట్టేవారు. కొన్ని చిక్కుకుని దొరికితే దూరంగా తీసుకువెళ్లి వదిలేసే వారు. కొన్నాళ్ల తర్వాత మళ్లీ మామూలే. ఇళ్లపై పెంకులను లాగేస్తుండటంతో చాలామంది పెంకులకు టార్పాలిన్లు కప్పుతున్నారు.

అడవుల్లో ఆహారం లభించక..

గతంలో అడవుల్లో సీజన్ వారీగా వివిధ రకాల పండ్లు దొరికేవి. అవి తింటూ కోతులు జీవించేవి. పోడు వ్యవసాయం, వంటచెరకు కోసం అడవులను నరికేస్తుండటంతో పండ్ల లభ్యత తగ్గి కోతులు గ్రామాల్లోకి వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లూ అటవీ శాఖ మొక్కల నాటే కార్యక్రమాన్ని మొక్కుబడిగా చేపట్టింది. జిల్లా విస్తీర్ణంలో కనీసం 33 శాతం అడవులు ఉండాల్సి ఉండగా.. 19 శాతమే ఉన్నాయి. ఫలితంగా కోతులు జనావాసాలపై పడుతున్నాయి.

సర్పంచులు పట్టించొచ్చు



పంచాయతీ నిధులతో సర్పంచులు కోతులను పట్టించవచ్చు. కన్జర్వేటర్‌కు సమాచారం ఇచ్చి అటవీ ప్రాంతాల్లో వదిలిపెట్టొచ్చు. పశ్చిమగోదావరి జిల్లాలో కోతులు పట్టేవారు ఉన్నారు. అటవీ అధికారులను సంప్రదించి బోన్లు తీసుకువెళ్లవచ్చు. నక్కపల్లి, రాంబిల్లి, చోడవరం ప్రాంతాల్లోనూ కోతుల బెడదపై గతంలో ఫిర్యాదులొచ్చాయి.

– లక్ష్మణ్, అటవీ శాఖాధికారి

ఆవరణలో మురుగు.. శుభ్రత కనుమరుగు

కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పారిశుద్ధ్యం లోపించి దోమల వ్యాప్తి అధికమైంది. గ్రామాల్లో జ్వరాల కేసులు అధికంగా నమోదవుతున్నాయి. పరిసరాల శుభ్రత పాటించాలని ప్రచారం చేస్తున్న అధికారులు తమ కార్యాలయాల పరిధిలో ఆచరించడం లేదు. ఇందుకు మాకవరపాలెం ఆరోగ్య కేంద్రమే నిదర్శనం. ఈ కేంద్రం ఆవరణలో మురుగు నీరు నిలిచి పరిసరాలు కంపుకొడుతున్నాయి. ఆవరణలోని తాగునీటి పథకం నుంచి తరచూ నీరు వృథా కావడం తోపాటు వర్షపు నీరు రోజుల తరబడి నిలిచి పరిసరాలు దోమలకు ఆవాసంగా మారాయి. ఎన్నికలకు ముందు గ్రావెల్‌తో లెవెల్ చేసేందుకు అంచనాలు రూపొందించినా తర్వాత పనులు జరగలేదని వైద్యులు చెబుతున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించి సమస్య పరిష్కారంపై దృష్టిసారించాలని రోగులు కోరుతున్నారు.



ఆరోగ్య కేంద్రం ఆవరణలో మురుగు నీరు

– న్యూస్‌టుడే, మాకవరపాలెం

విజ్ఞాన సముపార్జనతో రాణింపు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: విద్యా సంబంధ విషయాలతో పాటు విజ్ఞాన సముపార్జనతో రాణించగలరని బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని మాధవి విద్యార్థినులకు సూచించారు. భారత విద్యార్థి సమాఖ్య (ఎస్‌ఎఫ్‌ఐ) నిర్వహించిన పోటీల్లో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకుడు త్రిమూర్తులు, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు గీతాకృష్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హెచ్‌ఎం మాధవి

మధ్యాహ్న భోజనంపై అభిప్రాయ సేకరణ

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: బడి పిల్లలకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం మరింత రుచికరంగా ఉండేలా చేయాల్సిన మార్పులు, చేర్పులపై అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు చెప్పారు. నర్సీపట్నంలోని జడ్పీ హైస్కూల్ (ముస్లిం బడి)ను శనివారం సందర్శించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, భోజనం నాణ్యతను పరిశీలించారు.

వసతిగృహాల్లో న్యాయమూర్తి ఆకస్మిక తనిఖీలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పట్టణంలోని వసతిగృహాలను స్థానిక సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి.షియాజ్ ఖాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూచనలతో ఈ తనిఖీలు నిర్వహించారు. ఇటీవల కలుషితాహారంతో విద్యార్థులు అస్వస్థతకు గురవడం, సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కోవడం తదితర సంఘటనల నేపథ్యంలో ఇక్కడి మూడు హాస్టళ్లు సహా బాల సదనాన్ని న్యాయమూర్తి పరిశీలించారు. రికార్డులను చూశారు. ఆహార పట్టిక ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. భవనాల పరిస్థితి, పారిశుద్ధ్యం, నీటి సదుపాయాలను గమనించారు. వీటన్నింటిపై పరిశీలన నివేదికను హైకోర్టుకు సమర్పిస్తామని పేర్కొన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఎంఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న న్యాయమూర్తి షియాజ్ ఖాన్

మంత్రి దృష్టికి పర్యటక అభివృద్ధి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నాన్ని పర్యటకంగా అభివృద్ధి చేయాలని ఆ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ను కోరినట్లు ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పంచాడ హరనాథ్, సంయుక్త కార్యదర్శి అల్లాడ సురేష్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నంలోని పురాతన శివాలయం ప్రాంతంలో ఉద్యానం, పెద్దచెరువులో బోటు షికారు ఏర్పాటు అంశాలను పరిశీలించాలని కోరామన్నారు.

పంచాయతీలకు పుష్కలంగా నిధులు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పుష్కలంగా నిధులు మంజూరు చేస్తోందని నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి రాజాన సూర్యచంద్ర పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో శనివారం పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. నాయకులు గణేష్, దొరబాబు, చిరంజీవి, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్యచంద్ర

కాలనీల్లో సదుపాయాలు కల్పిస్తాం



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు

చోడవరం, రోలుగుంట, న్యూస్‌టుడే: ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేయకుంటే నిధులు వెనక్కుపోతాయని ఎమ్మెల్యే కేఎస్‌ఎన్‌ఎస్ రాజు లబ్ధిదారులకు సూచించారు. నర్సయ్యపేట లేఅవుట్‌లో శనివారం 'మన ఇల్లు.. మన గౌరవం' కార్యక్రమంలో పాల్గొని సమస్యలు తెలుసుకున్నారు. 'ఇంకా ఆరు నెలల సమయం ఉంది. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించండి. లేఅవుట్‌లో 594 మంది లబ్ధిదారులకు 146 మందే నిర్మాణాలు పూర్తి చేశారు. 71 మంది పనులు ప్రారంభించాల్సి ఉంది. త్వరలోనే మౌలిక వసతుల కల్పిస్తామ'ని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణ సంస్థ డీఈఈ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీడీవో ఆంజనేయులు, ఏఈ రవిబాబు, లక్ష్మీపురం సర్పంచి ఆదిగణపతినాయుడు, మాజీ సర్పంచులు డీకే శ్రీను, గట్టా శ్రీను, తెదేపా మండల అధ్యక్షుడు గంగాధర్, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు. రోలుగుంట, కొండపాలెంలలో లేఅవుట్లను మండల ప్రత్యేకాధికారి రామ్మోహన్‌రావు పరిశీలించారు. కొండపాలెం ఉప సర్పంచి చిరంజీవి, ఏఈ ప్రేమానందం వెంట ఉన్నారు.

రావికమతం: టి.అర్జాపురం - కొట్నాబిల్లి రోడ్డు అభివృద్ధి, గిరిజన గ్రామాల్లోనే నెలకొన్న సమస్యలను టి.అర్జాపురం సర్పంచి మడగల ఫాల్గుణ తదితరులు ఎమ్మెల్యే రాజు దృష్టికి శనివారం తీసుకువచ్చారు. పాత కొట్నాబల్లిలో జల్‌జీవన్ మిషన్ నిధులతో ట్యాంకు నిర్మాణం ప్రారంభించలేదన్నారు. విద్యుత్తు స్తంభాలు, సెల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఉప సర్పంచి రాముకుమారి, ఎంపీటీసీ సభ్యుడు కొండలరావు, వార్డు సభ్యులు ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

నాతవరం, మాకవరపాలెం, గొలుగొండ: గునుపూడిలో అనకాపల్లి పార్లమెంట్ తెదేపా కార్యదర్శి కె.మరిడియ్య ఆధ్వర్యంలో మాజీ సర్పంచి స్వామినాయుడు తదితరులు కరపత్రాలు పంచారు. సరుగుడులో సచివాలయం వద్ద మన ఇల్లు.. మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచి గంగరాజు, మాజీ సర్పంచి రాజుబాబు పాల్గొన్నారు. తామరం పంచాయతీ కార్యక్రమంలో ఎంపీడీఓ సీతామహాలక్ష్మి, చీడిగుమ్మలలో మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులతో సమావేశమయ్యారు. సర్పంచి చినబ్బాయి, జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు గిరిబాబు, అప్పలనాయుడు, సచివాలయ, గృహనిర్మాణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.



మాడుగులలో లబ్ధిదారులతో అధికారులు, ప్రజాప్రతినిధులు

కె.కోటపాడు: కింతాడ, కొరువాడ గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారిణి నాగలక్ష్మి పర్యటించి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఉప తహసీల్దారు రమేశ్, సర్పంచులు నారాయణమూర్తి, అక్కునాయుడు, నాయకులు నర్సింహనాయుడు, సూర్యనారాయణ, ముత్యాలనాయుడు పాల్గొన్నారు.

దేవరాపల్లి: ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ లబ్ధిదారులకు సూచించారు. దేవరాపల్లిలో నిర్మాణంలో ఉన్న కాలనీ సముదాయాన్ని సర్పంచి పెంటమ్మ, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణమూర్తి, తెదేపా నాయకులు దేముళ్లతో కలిసి పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. మండలంలో ఇళ్ల నిర్మాణ ప్రగతిని ఏఈఈ తేజ వివరించారు. రైవాడ, గరిసింగి తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచి లక్ష్మి, తెదేపా నాయకులు నానాజీ, సూర్యనారాయణ పాల్గొన్నారు.

మాడుగుల గ్రామీణం: జగ్గన్నచావిడి గొడగల వీధిలో ఈవోఆర్డీ మీనాకుమారి గృహ నిర్మాణ లబ్ధిదారులతో సమావేశమయ్యారు. సర్పంచి కళావతి, పంచాయతీ కార్యదర్శి నాయుడు, గృహనిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి ఏఈ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఒడికి గణనాథుడు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ఒమ్మలిలో ముఖలింగేశ్వర యూత్ ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడు శనివారం రాత్రి నిమజ్జనానికి తరలి వెళ్లాడు. డీజే, తీన్‌మార్, కోలాటం, నేల వేషాలు, బాణసంచా పేలుళ్లతో ఊరేగింపు నిర్వహించి గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు.

చోడవరం పట్టణం, బుచ్చెయ్యపేట: అన్నవరంలో వినాయకుడి నిమజ్జనోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. కోలాటం, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, వేషధారణలు ఆకట్టుకున్నాయి. వడ్డాది దొరబాబు కాలనీలో వినాయక మండపం వద్ద అన్న సమారాధన చేశారు. బంగారుమెట్టలో నిమజ్జనోత్సవ ఊరేగింపు ఘనంగా జరిగింది. చిన్నారుల కోలాటం, డీజే డ్యాన్సులు అలరించాయి.



అన్నవరంలో అనుపోత్సవానికి తరలుతున్న విగ్రహం

ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం

దేవరాపల్లి, న్యూస్‌టుడే: మారేపల్లిలో శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి తెదేపా నాయకులు, మాజీ ఎంపీపీ పోతల అచ్చియమ్మ, పాత్రునాయుడు దంపతులు రూ.50 వేలు విరాళం ఇచ్చారు. ఆలయంలో శనివారం ప్రత్యేక పూజల అనంతరం కమిటీ సభ్యులు అవుగడ్డ రామ్మూర్తినాయుడు, కోటిపల్లి నాయుడుకి ఈ మొత్తం అందజేశారు.



ఆలయ కమిటీకి నగదు అందజేస్తున్న దాతలు

ఉత్సాహంగా బాలికల క్రీడా పోటీలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాల మైదానంలో శనివారం నియోజకవర్గ స్థాయి బాలికల ఆటల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. నాలుగు మండలాల నుంచి 400 మంది విద్యార్థినులు కబడ్డీ, ఖోఖో, వాలీవాల్, బాడ్మింటన్, చదరంగంలో తలపడ్డారు. ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మండల విద్యాశాఖాధికారి నాగేంద్ర, నియోజకవర్గ క్రీడల సమన్వయకర్త రుత్తల శ్రీనివాసనాయుడు, వ్యాయామ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



కబడ్డీలో తలపడుతున్న నాతవరం, గొలుగొండ జట్లు

వాలీబాల్ జట్టుకు ఎంపిక

కృష్ణదేవిపేట: కొత్తమల్లంపేట జడ్పీ పాఠశాల విద్యార్థి బొడ్డు అజయ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఏఎల్‌పురంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన అతడ్ని ప్రధానోపాధ్యాయిని కుమారి, వ్యాయామోపాధ్యాయిని రమణమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

రావికమతం, కె.కోటపాడు: రావికమతం జడ్పీ పాఠశాల క్రీడా మైదానంలో చోడవరం నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. జిల్లా ఉప విద్యాశాఖాధికారి అప్పారావు పోటీలను ప్రారంభించారు. బాలుర అండర్-14, 17 విభాగాల్లో జరిగిన పోటీల్లో నాలుగు మండలాల పరిధిలోని జడ్పీ పాఠశాలల నుంచి 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా జిల్లా స్థాయి పోటీలకు 120 మందిని ఎంపిక చేసినట్లు సమన్వయకర్త కన్నంనాయుడు చెప్పారు. ఎంఈవోలు తలుపులు, బ్రహ్మాజీ, హెచ్‌ఎం మల్లికార్జునరావు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. చౌడువాడలో మాడుగుల నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి.



రావికమతంలో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

చోడవరం గ్రామీణం: అండర్-17 బాలుర విభాగంలో గవరవరం జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. పి.సురేంద్ర వాలీబాల్, హైజంప్, వెంకటేష్ పరుగు పందెం, చందు వాలీబాల్‌లో ప్రతిభ కనబరిచారని హెచ్‌ఎం సుందర్‌సింగ్ చెప్పారు.

నర్సీపట్నం ఆర్డీఓగా బాధ్యతల స్వీకరణ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నం ఆర్డీవోగా పాలకొండ నుంచి బదిలీపై వచ్చిన వి.వి.రమణ శనివారం సబ్ కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ పాలనాధికారి, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. పలువురు తహసీల్దార్లు మర్యాదపూర్వకంగా కలిశారు. రమణ గతంలో నర్సీపట్నం సహా డివిజన్‌లోని ఆరు మండలాల్లో తహసీల్దారుగా పనిచేశారు. సబ్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బదిలీపై వెళ్తున్న ఆర్డీఓ జయరామ్‌ను శనివారం రాత్రి తహసీల్దార్లు, రెవెన్యూ ఉద్యోగులంతా సత్కరించి వీడ్కోలు పలికారు.



వి.వి. రమణ

ఐఓఎస్‌గా బాబు: సర్వే విభాగం ఇన్‌స్పెక్టర్ (ఐఓఎస్)గా ఎంఆర్‌పీ బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. భూసర్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు నర్సీపట్నం డివిజన్ పరిధిలోని సర్వే ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికారు. ఈయన గతంలో డివిజన్ ఉప పరిశీలకుడిగా పనిచేశారు. నర్సాపురంలో ఐఓఎస్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా శంకర్

రోలుగుంట, చీడికాడ: మండల డిప్యూటీ తహసీల్దార్‌గా శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధి హామీ పథకం చీడికాడ మండల ఏపీఓగా గంగునాయుడు, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఏఈగా కనకమ్మ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సతీశ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొడ్డు శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

రావికమతం, న్యూస్‌టుడే: ప్రాథమిక విద్యకు ప్రతిబంధకంగా మారిన జీవో నంబరు 117ను రద్దు చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వత్సవాయి శ్రీలక్ష్మి డిమాండు చేశారు. మరుపాక, మేడివాడ, రావికమతం పాఠశాలల్లో శనివారం సభ్యత్వ నమోదు చేపట్టారు. అనంతరం ఎంఆర్‌సీ భవనంలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అప్పారావు, ప్రధాన కార్యదర్శి గెంజి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లో మరోసారి విచారణ

రోలుగుంట, న్యూస్‌టుడే: జానకిరాంపురం పీఏసీఎస్‌లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) అధికారులు శనివారం మరోసారి విచారణ నిర్వహించారు. సొసైటీ కార్యదర్శి బోళెం రామకృష్ణపై కుసర్లపూడికి చెందిన కొంతమంది సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఇప్పటికే మూడు పర్యాయాలు విచారణ జరిగిన విషయం తెలిసిందే. బ్యాంకు సీనియర్ ఇన్‌స్పెక్టరు మరిడియ్య సొసైటీ సభ్యులను విచారించి వారి అభిప్రాయాలను నోట్ చేసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743
చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74737

కె.కోటపాడు, న్యూస్‌టుడే:

?: చౌడువాడ సమీపంలో చిట్టిగెడ్డ ఆక్రమణలకు గురైంది.
– నాయుడు రైతు, చౌడువాడ

✓: ఫిర్యాదు చేస్తే సర్వే చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.
– సత్యంనాయుడు, డీఈ, జలవనరుల శాఖ, కె.కోటపాడు

ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆరోపణలు

నర్సీపట్నం అర్బన్, చోడవరం, మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: వంద రోజుల పాలనలో వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడారంటూ కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేస్తోందని వైకాపా నాయకులు మండిపడ్డారు. మాడుగుల, నర్సీపట్నం, చోడవరంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో మాజీ మంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ ఎమ్మెల్యేలు ఉమాశంకర్ గణేష్, కరణం ధర్మశ్రీ తదితరులు పూజలు చేసి ప్రదక్షిణలు చేశారు. వడ్డాది వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. వైకాపా జిల్లా అధ్యక్షునిగా నియమితులైన బూడి ముత్యాలనాయుడును మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ చోడవరంలోని తన కార్యాలయంలో సన్మానించారు.

మినీ జలాశయం సాకారమయ్యేనా?

కె.కోటపాడు, న్యూస్‌టుడే: జల సిరులు సమృద్ధిగా ఉన్నప్పటికీ సమర్థంగా వినియోగించుకోవడంపై పాలకులు దృష్టిసారించడం లేదు. ఫలితంగా ఏటా రైతులు సాగునీటికి అవస్థలు పడాల్సి వస్తోంది. ఆర్లి - చింతపాలెం మధ్యలో ఉన్న మూడు గెడ్డలు కలిసేచోట మినీ జలాశయం ఏర్పాటుకు గతంలో ప్రయత్నాలు జరిగినా.. అడుగు ముందుకు పడలేదు. అప్పట్లో ఎమ్మెల్యేగా పనిచేసిన వేచలపు పాలవెల్లి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేశారు. అనుమతుల వచ్చే సమయంలో ఆయకట్టు రైతులు కొందరు తమ భూములు జలాశయ నిర్మాణంలో కోల్పోవాల్సి వస్తుందని సర్వేకు వచ్చిన అధికారులకు సహాయ నిరాకరణ చేశారు. ఆ తర్వాత మంత్రిగా పనిచేసిన కొణతాల రామకృష్ణ, అంతకుముందు మాజీ మంత్రి కోళ్ల అప్పలనాయుడు చేసిన ప్రయత్నాలూ విఫలమయ్యాయి. విశాఖ డెయిరీ ఛైర్మన్‌గా ఆడారి తులసీరావు ఉన్నప్పుడు మినీ జలాశయం ఏర్పాటు మరోసారి తెరపైకి వచ్చింది. అప్పుడూ స్థానికంగా కొందరు రైతులు అడ్డుకున్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దృష్టిసారించి మినీ జలాశయం కలను సాకారం చేయాలని గుల్లిపల్లి, చౌడువాడ, శేమునాపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు కోరుతున్నారు.



మినీ రిజర్వాయరు ప్రతిపాదిత ప్రాంతం

పెందుర్తి

హోమియో ఆసుపత్రి తాత్కాలిక భవనంలోకి మార్పు

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే: కృష్ణానగర్ ప్రధాన రహదారిలో ఉన్న హోమియో ఆసుపత్రిని శనివారం స్థానిక రాధాకృష్ణ ప్రయివేటు భవనంలోకి తాత్కాలికంగా మార్చారు. ప్రస్తుత ఆసుపత్రి భవనం శిథిలమవ్వడంతో దాన్ని పూర్తిగా తొలగించి జీవీఎంసీ నిధులు రూ.31.50లక్షలతో కొత్త భవనం నిర్మించనున్నారు. నూతన కట్టడం అందుబాటులోకి వచ్చేవరకు ప్రయివేటు భవనంలో వైద్యసేవలు అందించనున్నట్లు కార్పొరేటర్ రాపర్తి కన్నా, హోమియో వైద్యుడు వై.చంద్రశేఖర్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM - 1 PM)

పెందుర్తి : 90598 98721 వేపగుంట: 93472 79909

– న్యూస్‌టుడే, పెందుర్తి

సమస్య: జీవీఎంసీ 96వ వార్డు ఏకలవ్య కాలనీలో 329బి/6/2, పెందుర్తి ప్రసాద్‌నగర్‌లో 195బి/12 స్తంభానికి ఉన్న వీధి దీపాలు వెలగడం లేదు. శివారు ప్రాంతాలు కావడంతో రాత్రివేళ చీకట్లో స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

– పిండ్రిక రాము, ఏకలవ్య కాలనీ, ఎ.సత్యనారాయణ, ప్రసాద్‌నగర్

సమాధానం: మీ ప్రాంతాల్లో వెలగని వీధి దీపాలకు త్వరలోనే మరమ్మతు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

– శివ రామ్‌ప్రసాద్, ఏఈ, 96వ వార్డు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

■ సంప్రోక్షణ పూజల్లో పాల్గొనండి

వేపగుంట, న్యూస్‌టుడే: తిరుపతి లడ్డూ అపవిత్రంపై ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ చేపట్టిన సంప్రోక్షణ దీక్షలో భాగంగా చివరి మూడు రోజులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నామని ప్రజలంతా పాల్గొని సంఘీభావం తెలపాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు శనివారం పిలుపునిచ్చారు. జీవీఎంసీ 94వ వార్డు జనసేన అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి, నాయకులు తనకాల శ్రీను, మోటూరు తేజ, చక్కా శ్రీను సారథ్యంలో వేపగుంట ఆంజనేయస్వామి ఆలయం వద్ద శనివారం సంప్రోక్షణ దీక్ష చేపట్టారు. ఎమ్మెల్యే పంచకర్ల పాల్గొని మాట్లాడారు. గత 7 రోజులుగా పలు ఆలయాల వద్ద దీక్షలు చేశామని చివరి మూడు రోజులు నగర సంకీర్తన, మంత్రపఠనం చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త నాగబాబు, జిల్లా తెదేపా ఆర్గనైజింగ్ కార్యదర్శి శేఖరబాబు, నియోజకవర్గం భాజపా సమన్వయకర్త గొర్లె రామునాయుడు పాల్గొన్నారు.

■ జీవితంలో విద్యార్థి దశ కీలకం

సబ్బవరం, న్యూస్‌టుడే: జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు డాక్టర్ గుళ్లేపల్లి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. కళాశాల స్వాగత వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చేసే తప్పులను గుర్తించి సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత అధ్యాపకులపై ఉందన్నారు. కళాశాల సాధించిన ప్రగతిని ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆమె సత్కరించారు. కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు కొటాన రాము, ఉప ప్రిన్సిపల్ బి.శంకర్ పాల్గొన్నారు.

■ 30న రైఫిల్, వుషు పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) విశాఖ ఉమ్మడి జిల్లా స్థాయి రైఫిల్ షూటింగ్, వుషు పోటీల ఎంపికలు పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్ మైదానంలో ఈనెల 30న ఉదయం 9 గంటలకు నిర్వహించనున్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా ఎస్జీఎఫ్ కార్యదర్శులు వి.దేవుడు, ఎం.వి.నాగేశ్వరరావు శనివారం తెలిపారు. అండర్-14, 17 బాలబాలికల విభాగంలో వేర్వేరుగా పోటీలు, ఎంపికలు జరుగుతాయన్నారు.

■ జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో చోరీ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం గొర్లెవానిపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలోని ఓ ఇంట్లో శనివారం చోరీ జరిగింది. సీఐ ఆర్.మల్లికార్జునరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీలోని బ్లాక్‌నెంబరు 36లోని పైఅంతస్తులో గంపరాయ భాగ్యలక్ష్మి గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈమె ఉదయం ఇంటి తలుపులు వేసుకుని స్థానిక రెస్టారెంట్‌లో పనిచేయడానికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపుల తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలకి వెళ్లి చూడగా బీరువాలోని ముప్పావుతులం బంగారం చెవిలీలు, 9 తులాల వెండిపట్టీలు, రూ.50వేలు నగదు కనబడకపోవడంతో దొంగతనం జరిగిందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

■ భగత్‌సింగ్‌కు ఘన నివాళి

సుజాతనగర్(పెందుర్తి), న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్య పోరాట యోధుడు భగత్‌సింగ్ జయంతిని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) శనివారం ఘనంగా నిర్వహించింది. సుజాతనగర్ దరి భగత్‌సింగ్ భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ నివాళి అర్పించారు. కార్యక్రమంలో పెందుర్తి సమాఖ్య శాఖ ప్రతినిధులు లక్ష్మీనారాయణ, పవన్, స్థానిక యువత పాల్గొన్నారు.



భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఏఐవైఎఫ్ ప్రతినిధులు

ఒక రోజు వర్షం.. వారమంతా అవస్థలు





చాణక్యనగర్ రామాలయం వద్ద..

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయకపోతే వాటివల్ల కలిగే ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్లన్నీ దెబ్బతినడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. గతంలో ఆయా ప్రాంతాల్లో జరిగిన యూజీడీ పనుల కారణంగా ఎక్కడికక్కడ రోడ్లు తవ్వేశారు. గతంలో ఉన్న బీటీ, సీసీ రహదారులను తవ్వేసి రోడ్డు మధ్యలో గొట్టాలను అమర్చారు. ఆ గోతులను తిరిగి పూడ్చడంలో నాణ్యత పాటించకపోవడంతో గోతులున్న చోట మట్టి కుంగిపోయింది. పలు చోట్ల రోడ్డు మధ్యలో భారీ గుంతలు ఏర్పడి ప్రయాణం నరకంగా మారిందని పలు కాలనీల ప్రజలు గగ్గోలుపెడుతున్నారు.

ఏ కాలనీ చూసినా అదే దుస్థితి..

ఒకరోజు వర్షం కురిస్తే వారం రోజులపాటు అవస్థలు పడే పరిస్థితి వస్తోందని కాలనీల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 97వ వార్డు పరిధిలోని డబ్ల్యూటీటీ కాలనీలో నాలుగు రోడ్ల కూడలిలో భారీ గుంత ఏర్పడింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అది చెరువును తలపిస్తోంది. నిత్యం ఈ బురదలో నుంచే రాకపోకలు సాగించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. చాణక్యనగర్‌లోని రామాలయం ఎదురుగా కూడలిలో రెండు భారీ గుంతలు ప్రజలను భయపెడుతున్నాయి. రాత్రివేళ ఈ దారిలో చిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించాల్సి వస్తోందని ద్విచక్ర వాహన చోదకులు చెబుతున్నారు. చినముషిడివాడ శాంతినగరం నుంచి రైతుబజార్ వైపు వెళ్లే మార్గం దయనీయంగా మారింది. దారంతా కంకరతేలి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. ఇరుకైన ఈ దారిలో గుంతల్లో వర్షం నీరు నిలిచి పాదచారులు సైతం రాకపోకలు సాగించలేని దుస్థితి ఏర్పడుతోందని అక్కడి వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శాంతినగరంలో రహదారి దుస్థితి..

దారులు బాగు చేయాలని వినతి

కాలనీల్లో ధ్వంసమైన రహదారులను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు. కొత్త రోడ్ల నిర్మాణానికి సమయం పట్టే పరిస్థితి ఉంటే కనీసం మరమ్మతులైనా చేయాలని విన్నవిస్తున్నారు. ఇటీవల ప్రధాన రహదారుల్లో గుంతలను పూడుస్తున్న నేపథ్యంలో అదే తరహాలో కాలనీల్లోని గుంతలను కూడా పూడ్చాలని కోరుతున్నారు. ఏళ్లుగా పరిస్థితి ఇలాగే ఉన్నా రహదారుల నిర్మాణానికి నోచుకోవడం లేదని వాపోయారు.

ఎస్జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

సబ్బవరం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాకు సంబంధించి సబ్బవరంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో అండర్-19 విభాగంలో చదరంగం, క్యారమ్స్, మార్షల్ ఆర్ట్స్ పోటీలు నిర్వహించారు. ఇక్కడ గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు గురుకులం ప్రిన్సిపల్ ఎన్.రామకృష్ణ, ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్.శ్రీలక్ష్మి తెలిపారు. పీడీలు సుధాకర్, సీఎల్ఎన్ ప్రసాద్, సూర్యనారాయణ తదితరులు పర్యవేక్షించారు. క్యారమ్స్ బాలుర విభాగంలో కె.ఆచారావు, జి.కమలాకర్, ఎం.రాజ్‌కుమార్, సీహెచ్ జాన్, ఎ.హరీష్, బాలికల విభాగంలో వై.భవాని, ఎస్.ప్రియదర్శిని, ఈ.సౌజన్య, ధాతిక, చదరంగం బాలుర విభాగంలో టి.మణిచందన్, జి.సాకేత్, వై.హరి, డి.చరణ్ తేజ, ఎస్.రఘు, బాలికల విభాగంలో ఎ.అలేఖ్య, పి.చైతన్యదీప్తి, ఎస్.పూజిత, కె.యశస్విని, కె.జ్యోతి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

వైద్య కాంట్రాక్టు కార్మికుల సమ్మె వాయిదా



కార్మిక సంఘం నాయకులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ శంకర్ ప్రసాద్

పెందుర్తి, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలోని నాలుగు సామాజిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఈ నెల 30వ తేదీ నుంచి పిలుపునిచ్చిన సమ్మెను వాయిదా వేసినట్లు ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ తెలిపారు. సమ్మె నేపథ్యంలో శనివారం పెందుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డీసీహెచ్ఎస్ సీహెచ్.శంకర్‌ప్రసాద్‌ను కలిశారు. సమస్యల పరిష్కారానికి అక్టోబరు 5వ తేదీ వరకు డీసీహెచ్ఎస్ గడువు కోరిన నేపథ్యంలో సమ్మె వాయిదా నిర్ణయం తీసుకున్నట్లు లక్ష్మణ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 5వ తేదీ నాటికి శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్‌కంట్రోల్, సూపర్‌వైజర్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే 6వ తేదీ నుంచి సమ్మెలోకి వెళ్తామన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పడాల గోవింద, భవాని, కుమారి, రామలక్ష్మి, ఉమాదేవి, బి.లక్ష్మి, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం ఇరువాడ పంచాయతీలోని కృపా సహకార కేంద్రంలో గ్రేస్ ఆఫ్ గాడ్ ట్రస్టు ఛైర్మన్ పువ్వల విజయ్‌కుమార్ శనివారం 30 మంది నిరుపేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ శ్యాంబాబు, మణమ్మ హాజరయ్యారు. ప్రతినెలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఛైర్మన్ పువ్వల విజయ్‌కుమార్‌ను అభినందించారు. కార్యక్రమంలో బ్రదర్ ఇస్సాక్, మ్యాథ్యూ, స్మైలీ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు కథనానికి స్పందన

చెట్ల కొమ్మలు తొలగింపు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే

నాయుడుతోట దరి నర్సింగబిల్లమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో విద్యుత్తు స్తంభాలను చుట్టేసి ప్రమాదకరంగా మారిన చెట్ల కొమ్మలను ఆ శాఖ సిబ్బంది శనివారం తొలగించారు. 'చెట్ల కొమ్మల్లో విద్యుత్తు స్తంభాలు' శీర్షికతో ఈనెల 27న శుక్రవారం 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈపీడీసీఎల్ ఏఈ సీహెచ్ రమణ స్పందించి సిబ్బందితో చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించేలా చేశారు. కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.



పైడమ్మబంద గండి పూడ్చివేత

పరవాడ, న్యూస్‌టుడే


మేజర్ పంచాయతీ పరవాడలోని పైడమ్మబంద చెరువుకు పడిన గండిని అధికారులు పూడ్చివేశారు. ఈనెల 24న మంగళవారం రాత్రి కురిసన భారీ వర్షానికి వరద పెద్దఎత్తున చేరడంతో పైడమ్మబంద గట్టు కోతకు గురై గండి పడింది. దీంతో రైతుల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమస్యపై ఈనెల 25న 'పెడిమ్మబందకు గండి' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురించిన వార్తకు సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు స్పందించారు. లారీలపై మట్టిని తీసుకొచ్చి గండిని పూడ్చారు.



వేతన సవరణ ఒప్పందంతో కార్మికులకు మేలు

చినముషిడివాడ(పెందుర్తి), న్యూస్‌టుడే: దేశంలో ప్రధాన ఓడరేవులలో పనిచేస్తున్న పోర్టు, డాక్ కార్మికుల వేతన సవరణపై ముంబయిలో కేంద్ర నౌకాయాన, జలరవాణా శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్, ఆ శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో విశాఖ పోర్టు ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.కె.శర్మ పాల్గొన్నట్లు యూనియన్ కోశాధికారి కోన మంగయ్యానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో కార్మికులకు సంబంధించిన ఇన్సెంటివ్స్, పెన్షన్ తదితర అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందం కారణంగా కార్మికులకు మేలు కలుగుతుందన్నారు. 2022 జనవరి 1 నుంచి ఏరియర్స్ కూడా లభిస్తాయని వివరించారు. వేతన పెరుగుదల విషయంలో ఫెడరేషన్ కృషి వల్ల ఈ ఒప్పందం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు.

పీలా గోవింద్‌కు అభినందనల వెల్లువ



పీలా గోవింద్‌ను సత్కరిస్తున్న దస్తావేజు లేఖరుల సంఘం ప్రతినిధులు చిన్నారావు, శ్రీనివాసరావు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణను రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బలగ చిన్నారావు, సహాయ కార్యదర్శి పెంటకోట శ్రీనివాసరావు శనివారం పీలా నివాసంలో ఆయన్ను కలిసి పూలమాల వేసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

స్వర్ణాంధ్ర పోటీలకు స్పందన



పెందుర్తి పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర-2047 కార్యక్రమంలో భాగంగా పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కె.విరాజిత(చింతలగ్రహారం), ఎ.ధన్వంత్ బాబు(పెందుర్తి), జి.సౌజన్య (నరవ) పాఠశాలల విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వక్తృత్వ పోటీల్లో పి.అచ్యుతరావు(నరవ బీసీ గురుకులం), ఎలిసా(శాంతినగరం) ఖతిజ(వేపగుంట బాపూ పాఠశాల) విజేతలుగా నిలిచారు. వీరంతా జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయిని సీహెచ్.చిన్నమ్మాయి తెలిపారు. పోటీలను ఎంఈవో-1, 2 డి.త్రినాథరావు, టి.మధుమూర్తి పర్యవేక్షించారు. రిసోర్స్ పర్సన్ సింగంపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాలుడికి ఆర్థిక సాయం

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తికి చెందిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ అనారోగ్య బాధిత బాలుడికి శనివారం ఆర్థిక సాయం అందించింది. భీమిలి నియోజకవర్గం శొంఠ్యాం మండలానికి చెందిన నాగసాయి ఈశ్వర్ రెడ్డి(8) మానసిక దివ్యాంగుడు. ఇతడికి సదరం ధ్రువీకరణ కోసం కేజీహెచ్‌లో వైద్య పరీక్షలకు అవకాశం లేకపోవడంతో ప్రయివేటు ఆసుపత్రికి సిఫార్సు చేశారు. కూలీ పనుల చేసుకునే బాలుడి తండ్రి సత్యప్రసాద్ రెడ్డి వైద్య పరీక్షకు ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ముందకొచ్చింది. ఆ మేరకు రూ.10వేలు చెక్కును ట్రస్ట్ అధ్యక్షుడు దాడి శ్రీను, సిరిమళ్ల గణేశ్ బాలుడి తండ్రికి అందజేశారు.

శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్



ట్రాన్స్‌కో డిపో ముందు ధర్నా చేస్తున్న ఒప్పంద కార్మికులు

వేపగుంట, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులను తక్షణమే శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు ఏపీట్రాన్స్‌కో జిల్లా స్టోర్స్ డిపో ముందు శనివారం ధర్నా చేశారు. గోపాలపట్నం డివిజన్ సిటూ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ముద్దాడ ప్రసాదరావు పాల్గొని ప్రసంగించారు. ఈనెల 30న నగరంలో మహాధర్నా చేపట్టనున్నామన్నారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఏపీట్రాన్స్‌కో స్టోర్స్ హమాలీలు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ కార్మికుల ఆందోళన

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ప్లాంటు ప్రధాన గేటు ఎదురుగా ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడారు. కార్మికులకు ఎన్టీపీసీ లోగోతో కూడిన గుర్తింపు కార్డులను ఇవ్వాలని, ఈఎస్ఐ, పి.ఎఫ్, బోనస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వైద్య పరీక్షల పేరుతో కార్మికుల అక్రమ తొలగింపును నిలుపుదల చేయాలన్నారు. సీఐటీయూ నాయకులు గనిశెట్టి సత్యనారాయణ, గోవిందరాజ్, నాయుడు, రామారావు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీపీసీ ప్రధాన గేటు వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు, సీఐటీయూ ప్రతినిధులు

పూర్వ విద్యార్థుల దాతృత్వం



రమణికి చెక్కు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరంలో కలిసి పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వీరిలో ఒకరైన బండారు రమణ అనారోగ్య కారణంతో ఈనెల 16న మృతి చెందారు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె ట్రిపుల్ ఐటీ, కుమారుడు 9వ తరగతి చదువుతున్నారు. ఇంటి పెద్ద దిక్కు చనిపోవడంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతోంది. ఆ విషయాన్ని గమనించిన రమణ స్నేహితులైన పూర్వ విద్యార్థులు అంతా కలిసి తలా కొంత మొత్తాన్ని సేకరించి రూ.42,500 శనివారం రమణ భార్య రమణికి అందించారు.

ఆస్తి పన్ను చెల్లించి సహకరించండి

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-8 పరిధిలోని నివాసితులు అర్ధ సంవత్సరం పన్నులను ఈనెల 30లోగా చెల్లించి అభివృద్ధికి సహకరించాలని జోనల్ కమిషనరు హేమవతి కోరారు. ఈనెల 29న ఆదివారం శెలవు దినం అయినప్పటికీ పన్నులు చెల్లించేందుకు సౌకర్యం కేంద్రం తెరిచే ఉంచుతామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

భారీ గుంతలు.. వాహనాల మొరాయింపు



గాజువాక - ఎలమంచిలి రహదారిలో కిలోమీటరు మేర నిలిచిపోయిన భారీ వాహనాలు

పరవాడ, న్యూస్‌టుడే: గాజువాక - ఎలమంచిలి ప్రధాన రహదారిలోని పరవాడ పైడిమాంబ ఆలయ సమీపంలో రాకాసి గుంతలు కారణంగా శనివారం పెద్దఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. సుమారు కిలోమీటరు మేర వాహనాలు నిలిచిపోవడంతో చోదకులు, ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. వర్షాలకు ఇక్కడ రహదారి ధ్వంసమై గుంతలు పడి రాళ్లుదేలడంతో రాకపోకలకు వీలులేకుండా పోతోంది. ఈ దారి ఎన్టీపీసీ, ఫార్మాసిటీ, అచ్యుతాపురం ఎస్ఈజెడ్, గాజువాక, ఎలమంచిలి వెళ్లే భారీ వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఉదయం, సాయంత్రం సమయంలో ట్రాఫిక్ మరింత ఎక్కువగా నిలిచిపోతుందని పరిసర గ్రామాల ప్రజలు చెబుతున్నారు. లంకెలపాలెం నుంచి పరవాడ ప్రధాన మార్గంలోనూ ఇదే దుస్థితి. పరిమితికి మించి లోడుతో వెళ్లడంతో లారీలు మొరాయించి నిలిచిపోతున్నాయి. రాత్రి సమయంలో చీకటి కారణంగా మిగతా వాహనదారులకు దగ్గరికి వచ్చేవరకు ఈ వాహనాలు కనబడకపోవడంతో వాటిని ఢీకొట్టి ప్రమాదాల బారిన పడుతున్నారు. మొరాయించిన లారీల వద్ద ఎటువంటి భద్రత చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



పరవాడ సంపద తయారీ కేంద్రం వద్ద మొరాయించిన లారీ

బిల్లుల చెల్లింపుపై క్షేత్ర స్థాయి సర్వే

పరవాడ, న్యూస్‌టుడే: మేజరు పంచాయతీ పరవాడలో 2014 నుంచి 2019 మధ్యకాలంలో తెదేపా హయాంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుల వివరాల సేకరణ నిమిత్తం శనివారం గృహ నిర్మాణ అధికారులు, సచివాలయ సిబ్బంది క్షేత్ర స్థాయి సర్వే చేపట్టారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడంతో కొంతమంది బిల్లుల చెల్లింపు నిలిపివేసింది. దీంతో వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు ఆధ్వర్యంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ పైలా రమణబాబు, పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావు, సచివాలయ సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ తిరిగి వివరాలు నమోదు చేస్తున్నారు.



సర్వేలో పాల్గొన్న సచివాలయ, గృహ నిర్మాణ శాఖ సిబ్బంది

వార్డులు మారి నాలుగేళ్లు.. పేర్లు మాత్రం అలానే..



కేఎన్‌పాలెం సచివాలయంపై 55వ వార్డు అని రాసి ఉన్న దృశ్యం

పరవాడ, న్యూస్‌టుడే

జీవీఎంసీలో నాలుగేళ్ల క్రితం చేపట్టిన వార్డుల పునర్విభజనలో భాగంగా పలు ప్రాంతాలు ఇతర వార్డుల్లోకి మారాయి. ప్రస్తుత 77వ వార్డు గతంలో 55వ వార్డుగా ఉండేది. అయితే వార్డులోని కె.ఎన్.పాలెం, పెదపాలెం, గొల్లపేట, నమ్మిదొడ్డి కూడలిలో ఉన్న మొత్తం నాలుగు సచివాలయం భవనాలపైన ఇప్పటికీ 55వ వార్డు అని రాసిన పేర్లే దర్శనమిస్తున్నాయి. 77వ వార్డుగా మారి నాలుగేళ్లు అవుతున్నా ఇప్పటికీ భవనాల గోడలపై 55వ వార్డు అని రాసి ఉండడంతో అధికారుల తీరుపట్ల స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారంతా 55వ వార్డు అని రాసి ఉండడంతో అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పేర్లు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.



పెదపాలెంలో..